Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
సంపుటి : 4
సంచిక : 74
శనివారం
ఆగస్టు,26,2023
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
పేజీలు - 8 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

## ఈసారి కేసీఆర్ గెలిస్తే చంద్ర మండలంలో మూడెకరాలిస్తామంటారు: బండి సంజయ్



కరీంనగర్: ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్ని దొంగ హామీలైనా ఇచ్చేందుకు సిద్ధమయ్యారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. చంద్రయాన్ 3 విజయవంతమైన నేపథ్యంలో ప్రజలను నమ్మించేందుకు బీఆర్ఎస్ ను గెలిపిస్తే ఒక్కో కుటుంబానికి చంద్ర మండలంలో 3ఎకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఎద్దేవా చేశారు.

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri



## ఖమ్మంలో బిఆర్ఎస్‌కు
# తొలి ఓటమి
### బిజెపి నేత ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

ఖమ్మం, : బీఆర్ఎస్ పార్టీ మొదటగా ఓడిపోయే జిల్లా ఖమ్మం అని బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటలరాజేందర్ అన్నారు. ఇక్కడ ఆ ఆపార్టీకి ఏ మాత్రం బలం లేదని, బలగం అంతకన్నా లేదన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మడం లేదని కూడా అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..

## కుమారుడిని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించిన కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తున్న సంగతి తెలిసిందే. అంగన్‌వాడీలో చదువుకునే పిల్లలకు అత్యుత్తమ బోధనతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. అయితే భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల కూడా తన కుమారుడు కైరాను అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం చేర్పించారు. అర గంట పాటు అంగన్‌వాడీ కేంద్రంలోనే ఉన్న కలెక్టర్.. పిల్లలకు బోధించే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు టీచర్లు ఆటపాటలు నేర్పించారు.



### సచివాలయంలో ప్రార్థనాలయాల
# ప్రారంభం
### ప్రారంభోత్సవంలో పాల్గొన్న గవర్నర్, కెసిఆర్

హైదరాబాద్, : రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో గుడి, చర్చి, మసీదుల ప్రారంభం ఘనంగా జరిగింది. సర్వమత సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేలా నిర్మించిన ప్రార్థనా మందిరాలను గవర్నర్ తమిళిసైతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. నల్లపోచమ్మ ఆలయ పూర్ణాహుతి కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చర్చి ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మసీదును ప్రారంభించారు.





## మా సీఎం అభ్యర్థి
# కేసీఆర్..

**మరి మీ సీఎం అభ్యర్థి ఎవరు**
**మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా...**
**24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ కావాలా ...**
**ఈ ఎన్నికల్లో 100కుపైగా సీట్లు గెలుచుకుంటాం**
**ఆర్మూర్ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**
**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

ఆర్మూర్ ఆగస్ట్ 25 (ప్రజా మంటలు) : బీఆర్ఎస్ సీఎం అభ్యర్థి కేసీఆర్ అని, మరి మీ సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలని కాంగ్రెస్, బీజేపీ పార్టీలను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. వ్యవసాయానికి మూడు గంటలు మాత్రమే కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ కావాలా లేదా 24 గంటల నిరంతర విద్యుత్తు అందిస్తున్న సీఎం కేసీఆర్ కావాలా అన్నది రైతులు ఆలోచించుకోవాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్ల పెట్టమంటున్నదని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనలకు రూ. 15 లక్షల రుణమాఫీ చేసిన బీజేపీ ప్రభుత్వం రైతు రుణమాఫీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని తెలిపారు. ఆర్మూర్ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన కవిత పెర్కిట్ చౌరస్తాలో బీఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. మూడో సారీ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టికెట్ పొందిన తర్వాత మొదటి సారి జీవన్ రెడ్డి ఆర్మూర్ కు వచ్చారని, ఆయనను ఆశీర్వదించడానికి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. 2014లో మొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించుకున్నామని గుర్తు చేశారు. "ఏ ఫర్ ఆర్మూర్ , ఏ ఫర్ ఆశన్నగారి జీవన్ రెడ్డి" అని వ్యాఖ్యానించారు. 2014లో మొదటిసారి ఎమ్మెల్యే గా గెలపొంది జీవోల జీవన్ రెడ్డిగా పేరు తెచ్చుకున్నారని, రెండో సారి 30 వేల మెజారిటీతో ప్రజలు ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. ఇప్పుడు ముచ్చటగా మూడో సారి సీఎం కేసీఆర్ టికెట్ ఇచ్చారని, ఈ సారి కచ్చితంగా 60 వేల మెజారిటితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఏడాదిన్నర కాలం నుంచి జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్ తోనే ఉంటున్నారని, నీడలాగా నిరంతరం సీఎంతో కలిసి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. అలాగే, ఆకుల లలిత పార్టీలో చేరిన తర్వాత ఆమెను గౌరవించుకున్నామని, ఆమెకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు ఇస్తామని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డిని ఆశీర్వదించిన ఆకుల లలిత మరింత ఉన్నత స్థానంలో ఉంటారని తెలిపారు. ఆలూరు, డొంకేశ్వర్ ను మండల కేంద్రంగా చేశామని, ఆర్మూర్ ను రెవెన్యూ డివిజన్ చేసుకున్నామని వివరించారు. చెప్పిన ప్రతీ ఒక్కటి చేసుకుంటూ వచ్చామని, చెప్పిన పని చేస్తూ నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తున్నాము కాబట్టి ఒక హక్కుతోప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా...



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏవేవో పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవసాయానికి కేవలం మూడు గంటల విద్యుత్తు సరిపోతుందని అంటున్నారని, మూడు గంటల కరెంట్ సరిపోతుందా అని ప్రశ్నించారు.



### ఆర్థిక ప్రగతితో
# యోగి సర్కార్
### 16 శాతం వృద్ధిరేటు నమోదు


లక్నో : ఉత్తరప్రదేశ్‌ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించాలన్నా.. కోట్లాది మందిని పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చి జనజీవన స్రవంతిలోకి తీసుకురావాలన్న అంత్యోదయ తీర్మానంతో.. ప్రతి రంగంలోనూ యోగి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేస్తున్న ప్రయత్నాలు యూపీకి కొత్త చిత్రాన్ని తీసుకొస్తోంది.ఆర్థిక గణాంకాలను పరిశీలిస్తే.. కొవిడ్ -19 ప్రపంచ మహమ్మారి కారణంగా.. గత 2-3 సంవత్సరాలలో మొత్తం ప్రపంచం, దేశంలో ఆర్థిక మాంద్యం ఉంది. ఇంత జరిగినా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పటిష్టతతో వృద్ధిని కొనసాగించగలిగింది. ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో చేసిన కృషి ఫలితంగా రాష్ట్ర వార్షిక ఆదాయం నిరంతరం పెరుగుతోంది. జీఎస్డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 16,45,317 కోట్లు, ఇది 2021-22లో దాదాపు 20% పెరిగి రూ. 19,74,532 కోట్లకు చేరుకుంది.



### 2020 ఎన్నికల్లో అక్రమాలు..
### డొనాల్డ్ ట్రంప్
# అరెస్ట్

అట్లాంటా: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టయ్యారు. 2020 నాటి అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలు, అవకతవకలు, ఫలితాల్లో జోక్యం, కుట్ర వంటి ఆరోపణలు ట్రంప్ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అట్లాంటా ఫుల్టన్ కౌంటీ జైలు వద్ద పోలీసుల ఎదుట లొంగిపోయారు.

## ప్రజానాడి






## ఇండో-చైనా బంధం బలపడితే
# ప్రపంచంలో
# శాంతి, సుస్థిరత

న్యూఢిల్లీ : బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య సరిహద్దు వివా దం సహా ద్వైపాక్షిక అంశాలపై సంప్రదింపులు జరిగా యని బీజింగ్ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. భారత్-చైనా సంబంధాల మెరుగుపడితే ఇరు దేశాలతో పాటు ప్రజల ఉమ్మడి ప్రయోజనాలు నెరవేరతాయని జిన్‌పింగ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రపంచంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి, శాంతి, సుస్థిరతకు ఇండో - చైనా సంబంధాల బలోపేతం మార్గం సుగమం చేస్తుందని అన్నారు. సరిహద్దు ప్రాంతంలో శాంతిని కాపాడేందుకు ఇరు దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధా లను దృష్టిలో ఉంచుకుని సరిహద్దు సమస్యను సరైన రీతిలో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీతో జిన్‌పింగ్ స్పష్టం చేసినట్టు చైనా తెలిపింది. దక్షిణాఫ్రికాలో బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గురువారం పక్కపక్కన నడుస్తూ కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. భారత్-చైనా సరిహద్దుల్లో వాస్త వాధీన రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో అపరిష్కృత అంశా లపై ఈ సందర్భంగా జిన్‌పింగ్‌తో ఆందోళన వ్యక్తం చేశారని విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ పేర్కొ న్నారు. మోదీ, జిన్‌పింగ్‌ల మధ్య రెండు వారాల్లోనే ఇది రెండవ భేటీ కావడం గమనార్హం. అంతకుముందు ఢిల్లీలో జరిగిన జీ20 సదస్సు నేపథ్యంలో ఇరు దేశాధినేతల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి.

## మాజీ మంత్రి తుమ్మల రాజకీయ పయనం
# ఎటు.. ?



ఖమ్మం, : మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...రాజకీయ ప్రయాణంపై తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ రేపుతోంది. అనుచరులు చెప్పినట్లు కాంగ్రెస్‌లో చేరుతారా అన్నది హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో...ఆయన అనుచరవర్గం సమావేశాలు నిర్వహించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో...పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అనూహ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి కందాల ఉపేందర్ చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారు.

## పెద్దంపల్లిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీపీ



**జమ్మికుంట ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
పెద్ద%శీ%పల్లి గ్రామంలో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు ఆరు లక్షల రూపాయలతో డ్రైనేజీ మరియు రిటనింగ్ గోడ నిర్మాణ పనులు ప్రారంభము చేసిన ఎంపీపీ దొడ్డ మమతా ప్రసాద్ ఈ కార్యక్రమంలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి అని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, హరితహారం, జిగేల్ మనిపించే వీధి దీపాలతో గ్రామాలన్నీ పట్టణాలను మరిపిస్తున్నాయని తెలిపారు.. వచ్చే శాసనసభ ఎలక్షన్లలో కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ గౌరవ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని అభివృద్ధిని కొనసాగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ రామరాజు, ఫాక్స్ వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ గూడూరు శ్రీనివాసరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కుమార్, సీనియర్ నాయకులు మోటాపోతుల వెంకటరాజ%శీ%, పొద్దుటూరు నారాయణరెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మధు మేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**కోరుట్ల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
లయన్స్ క్లబ్ ఆఫ్ కొరట్ల వారి అధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం నాడు ఉచిత మధుమేహ వ్యాది నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మధుమేహం వల్ల కలిగే దుష్పరిణామాలు, ముందు జాగ్రత్త చర్యలు గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు లయన్ మోర బద్రేశం క్లబ్ సీనియర్ నాయకులు గంద్ర దిలీప్ రావు క్లబ్ ప్రెసిడెంట్ వనపర్తి చంద్ర మోహన్, సెక్రెటరీ కుందారపు మహేందర్, ట్రేసరర్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్, లయన్ అన్నం అనిల్, పోతని ప్రవీణ్ కుమార్, చౌకి రమేష్, తుమ్మనపెల్లి సత్యనారాయణ, పడాల నారాయణ గౌడ్, పోలాస రవీందర్, జక్కని ధనుంజయ్, గాజెంగి భూషణ్, పిడుగు గుణాకర్ రెడ్డి,నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
బహుజన సాహిత్య అకాడమీ తరఫున ప్రతిఏటా జాతీయస్థాయిలో ఇచ్చే అవార్డుల కొరకు ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు, కవులు, కళాకారులు తదితర రంగాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అకాడమీ రాష్ట్ర కమిటీ మెంబర్ ముక్కెర సంపత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15న ఢిల్లీలో జరిగే అఖిలభారత బహుజన రచయితల నాలుగవ జాతీయ సదస్సును పురస్కరించుకుని వివిధ రంగాలకు చెందిన ఉద్యమకారులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు సంఘ సేవకులు, విద్యావేత్తలు కవులు, కళాకారులకు, జ్యోతిరావు ఫూలే, డా. బాబాసాహెబ్ అంబేద్కర్, అబ్దుల్ కలాం తదితరుల పేరుతో సేవారత్న, కళా రత్న, సాహిత్య రత్న, నాట్యరత్న, విద్యారత్న, ఉమెన్ లీడర్షిప్ వంటి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో 27 రాష్ట్రాల నుంచి సుమారు 2500 మంది డెలిగేట్స్ పాల్గొంటారని అన్నారు. ఉత్సాహికులు తనను నేరుగా గాని, ఫోన్ లో ఫోన్ నం 99596 18206 గాని సంప్రదించాలని సంపత్ తెలిపారు.

## నేను బహుజన బిడ్డను నాకు హుస్నాబాద్ లో అవకాశం ఇవ్వండి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ 25 ఆగస్ట్ (ప్రజామాటలు)**
శుక్రవారం హుస్నాబాద్ మండల కేంద్రంలోని సిద్దేశ్వర ఆలయంలో



అలాగే పొట్లపల్లి రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసన అనంతర పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడానికి వెళుతున్నానని నాకు ఇక్కడి దేవతల ఆశీర్వాదము ఇక్కడి ప్రాంత ప్రజల ఆశీర్వాదం ఉండాలని అలాగే ఈ ప్రాంత అభివృద్ధి అధ్యయంగా బహుజన బిడ్డగా ఒక్కసారి పార్లమెంట్ మెంబర్ గా తెలంగాణ కోసం పార్లమెంటు సాక్షిగా పోరాటం చేసి చావు అంచులవరకు పోయి వచ్చిన నన్ను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూనని తెలిపారు.


# 308 మంది దివ్యాంగ పిల్లలకు కృత్రిమ అవయవాలు పంపిణీ

### - దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
308 మంది దివ్యాంగ పిల్లలకు కృత్రిమ అవయవాలు పంపిణీ భవిత సెంటర్స్ ద్వారా వివిధ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం దివ్యాంగులకు సమాజంలో ఒక వ్యక్తిగా ప్రత్యేక స్థానం కల్పించడం దివ్యాంగుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలో భారత కృతిమ అవయవాల నిర్మాణ సంస్థఅండ్ సమగ్ర శిక్ష, తెలంగాణ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ,కలెక్టర్ యాస్మిన్ భాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... దివ్యాంగ పిల్లలను వారి తల్లిదండ్రులు ఎంతగానో సంరక్షించుకుంటారని, ప్రభుత్వం ఇచ్చిన సౌకర్యాలు వారు వినియోగించుకోవాలని ఆత్మస్థైర్యంతో దివ్యాంగులు జీవించేలా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ లో ఒక సెపరేట్ విభాగం నడుస్తుందని దీంట్లో భాగంగానే ప్రత్యేకంగా శిక్షణ అయిన టీచర్స్ ను నియమించుకుని ఐ ఆర్ టి సి భవిత సెంటర్స్ లో దివ్యాంగులు చాలామంది నమోదు చేసుకుని మానసిక శారీరక దివ్యాంగులకు ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపీ ఇప్పిస్తున్నామన్నారు. విద్యాశాఖ ద్వారా విద్యా సంక్షేమానికి జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దివ్యాంగులను గుర్తించి వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ క్లచెస్ వివిధ ఇతర పరికరాలు అందించామన్నారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... దివ్యాంగుల అవసరాలను గుర్తించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వికలాంగులకు ప్రథమ ప్రాధాన్యత కేటాయిస్తూ వారికి అధిక నిధులు వెచ్చించి అనేక సహాయ ఉపకారణాలు అందిస్తున్న చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదని కొనియాడారు. వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎం కేసీఆర్ సహకారంతో ఇప్పటివరకు వికలాంగుల సహకార సంస్థ ద్వారా కోట్ల రూపాయలతో లబ్ది దారులకు 17 రకాల సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించామని గుర్తు చేశారు. నిజామాబాద్ ఎమెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వం ద్వారా చేసే సహాయమే కాకుండా వివిధ కంపెనీల తోటి మాట్లాడి వారి ద్వారా వచ్చే ఫండ్స్ ద్వారా కూడా నిధులు కేటాయిస్తు దివ్యాంగులకు పలురకాల సహాయ ఉపకరణాల పంపిణీ చేస్తున్నారని తెలిపారు. వికలాంగులకు ఏ సహాయ ఉపకరణాలు అందించిన అవి 100% ఉచితంగా అందిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగులను కోరారు. ఈ మధ్యనే వికలాంగుల శాఖను ప్రత్యేక శాఖగా కేటాయించి ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో 4%, సంక్షేమ పథకాల్లో 5% అమలు చేస్తున్నామన్నారు. సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రార్థించే పేదల కన్నా సహాయం చేసే చేతులు మిన్న విధంగా వికలాంగులకు అండగా ఉంటామని ముందుకు వచ్చి గొప్ప మనసును చాటుకున్న కంపెనీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ.... తల్లితండ్రుల కష్టాన్ని గుర్తించి దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రూ. 4,116 పింఛన్ అందించడం మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కే సాధ్యమైందని చెప్పారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా తల్లితండ్రులు వాడికి చేదోడు అందిస్తూ వారికి విద్యాబుద్ధులు నేర్పించి అన్ని రంగాల్లో రాణించే విధంగా చూడాలన్నారు. ఈరోజు దివ్యాంగులకు 15 రకాల ఉపకరణాలు అందించామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు జిల్లా పరిషత్ చైర్పర్సన్ జిల్లా కలెక్టర్, సంబంధిత ప్రజాప్రతినిధులు దివ్యాంగులకు ఉపకరణాల అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత , మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, డిఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వ్యాధి బాధిత లబ్ది దారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**కోరుట్ల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ చైర్మన్ బూరుగు రామస్వామి గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణమాస వేడుకలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బూరుగు రామస్వామి, సుభద్ర దంపతులతో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి, చౌటుకూరి అంజయ్య, ముత్యాల గంగాధర్, ఇల్లందుల వెంకట్రాములు, వంగపాటి రమణ,
చిలుక గంగాధర్, వెంకటేశ్వర్ రావు, కోటగిరి మహేష్, రంగు రమేష్, ఆడెపు కిరణ్, భూమయ్య, సతీష్, శ్రీనివాస్, పురుషోత్తం, ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, తిరుకోవెల ప్రసాద్, పేరంబదూరి శ్రీనివాస్, కిషోర్, సేనాపతి, కృష్ణచంద్ర భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# గడప గడపకు కాంగ్రెస్!



**కోరుట్ల రూరల్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
కోరుట్ల మండలం నాగులపేట్ గ్రామంలో గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రామాన్ని ప్రారంభించి ప్రతి ఇంటి గడపకు కివెళ్లిప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డక ప్రజలకు నెరవేర్చే హామీలు చెబుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు కోరారు. టీపీసీసీ డిలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమన్నీ ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడిన వెంటనే అమలు చేసే పథకాలని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మరియు సోంత ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం ఇస్తామని అలాగే ముఖ్యంగా మహిళలకు ఆర్.టి.సి బస్సులో ఉచిత ప్రయాణం. ప్రతి గృహానికి 200 యూనిట్ల లోపల వినియోగదారులకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరుగుతుంది అలాగే 18 సంవత్సరాలు నిండిన చదువుకొనే ప్రతి యువతికి ఉచిత ఎలక్ట్రికల్ స్కూటీ ఇవ్వడం జరుగుతుంది ,ముత్యంపేట లో మూలబడిన చెక్కర ఫ్యాక్టరీని తెరిపిస్తాం ,మరియు నిరుద్యోగులకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తాం ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల వరకు రైతులు రుణమాఫీ చేస్తామని రైతులకు భరోసా ఇస్తున్నాం అలాగే వరంగల్ డిక్లరేషన్ లో మా నాయకులు రాహుల్ గాంధీ వరి ధాన్యానికి 2500 రూపాయలు మరియు మిర్చికి 15000 వేల రూపాయలు మొక్కజొన్నకు 2200 మరియు మన ప్రాంతాన ముఖ్యంగా పసుపు మీద రైతులు ఎక్కువగా ఆధారపడుతము గనుక మద్దతు ధర 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు యండి జానీల్, మాజీ ఉపసర్పంచ్ మునీశ్వర్ రావు,మాజీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంగ గంగాధర్,జక్కుల రాజాం,పరస తుకరాం ,మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎఆర్ అక్బర్ ,ఫిసర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మెట్ పెల్లి పట్టణ అధ్యక్షుడు కుతుబోద్దీన్, యండి రహీం,బత్తిని రామనుజం, జలరాజం, కుంట వెంక గౌడ్, అరే రాజు, డా . ప్రతాప్, బోదుకం కిషన్, బోదుకం నాగరాజు, అరె నాగరాజు, తిండేరి రాజేందర్, వెంకటేష్, నవన్, కాశిరం, మహేందర్ గణేష్, రాజశేఖర్, గంగాధర్, రాజు, భరత్, రాజేందర్, సంతోష్, మస్తఫా, కాంగ్రెస్ సీనియర్, ఎన్ఎస్యూఐ యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరులో గుడుంబా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**పేరూరు 25 ఆగస్ట్ (ప్రజామంటలు)**
ములుగు జిల్లా పేరూరు మండలంలో ఎస్సై గొర్ల రమేష్ తన సిబ్బందితో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తులకు ఓటిపిని గాని, పిన్ గాని, అకౌంట్ డీటెయిల్స్ గాని చెప్పరాదని తెలియజేశారు. అలాగే గుడుంబా తయారీ, నిల్వ, నేరం గనుక ఇట్లాంటి కార్యక్రమానికి ఎవరైనా పాల్పడితే సమాచారం ఇవ్వాలన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**తరిగొప్పుల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
మండలంలోని మరియాపురం మరియు అబ్దుల్ నాగారం గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ సుహాసిని, డీపీవో రంగాచారి, ఫారెస్ట్ అధికారి శోభారాణి, పల్లె ప్రగతి పనులను, నర్సరీ, క్రిమటోరియం, సిగ్గేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనం తనిఖీ చేసి గ్రామంలో జరిగిన ప్రగతి పై సంతృప్తి వ్యక్తం చేసినరు. మరియపురం గ్రామంలో సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు బీరెడ్డి జార్జ్ రెడ్డి సొంత నిధులతో సొంత భూమిని వెచ్చించి గ్రామ అభివృద్ధికి కృషిని చేస్తున్నారు అని జిల్లా అధికారులు అభినందించారు.

## అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా వరలక్ష్మీవ్రతాలు



**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
అరవింద్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా మూడవ శుక్రవారం ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. ఈ కార్యక్రమ క్రతువును శ్రీమాన్ నంబి విష్ణువర్ధనాచార్య, ఆలయ అర్చకులు రోహిత్ శర్మ, నిర్వహించారు. వందలాదిమంది మహిళలు కుంకుమ బొట్టు పరస్పరం సమర్పించుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బట్టు సుధాకర్ ,ఉపాధ్యక్షుడు కొత్తమోహన్ ,వీరబత్తిని శ్రీనివాస్ ,ఆలయ నిర్వాహకులు గుడికందుల శ్రీనివాసు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, కొత్త పెల్లి శ్రీనివాసు, కొత్తపెల్లి నాగభూషణం, ముసిపట్ల లక్ష్మీనారాయణ, బోనగిరి శ్రీనివాసు, ఎర్ర రంజిత్, అనంతుల ప్రేమ్ కుమార్, నూనె రాధా కిషన్, మానుక సంతోష్, రావికంటి రాములు, బట్టు అరున్, ఊటూరి ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.


## 13వ వార్డులో అభివృద్ధి పనులు



**మెట్ పల్లి ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**
మెట్ పల్లి 13వ వార్డులో 10 లక్షలతో 14 ఆర్థిక సంఘం మిగులు నిధుల నుండి నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సుజాత సత్యనారాయణ ప్రారంభించారు. చైర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సహకారంతో మెట్ పల్లి పట్టణ అన్ని వార్డులు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్ని వార్డులు పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఇటీవల 10 కోట్ల మంజూరు అయ్యాయని వాటిని అన్ని వార్డుల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని 13వ వార్డు నూతనంగా 25 లక్షలతో నూతన సీసీ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభిస్తామని, ఎమ్మెల్యే మెట్ పల్లి మున్సిపాలిటీ అత్యధిక నిధులు తెస్తున్నందున మెట్ పల్లి పట్టణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్ బాల్క ముత్తమ్మ, బాల్క పవన్, రమాకాంత్ చారి, ఎస్. శ్రీనివాస్, ఏఈ అరుణ్ కుమార్, బి. మహేష్, మున్సిపల్ అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు పంచాయతీ ఉన్నతాధికారులపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

## - విజిలెన్స్ & ఎన్ ఫోర్స్ మెంట్, లేదా ఇతర నిఘా విభాగాలచే విచారణ జరిపించాలని విజ్ఞప్తి



బుగ్గారం ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

జగిత్యాల జిల్లాలోని ఆరుగురు పంచాయతీ ఉన్నతాధికారులు రాజకీయ, ఇతర ప్రలోభాలతో ఉద్యోగ బాధ్యతలను మైమరచి, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి విధులను, వారి అధికారాలను కూడా దుర్వినియోగం చేశారని వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రముఖ ఉద్యమ కారుడు, సీనియర్ జర్నలిస్ట్, ఆర్టీఐ సీనియర్ కార్యకర్త, హక్కుల కార్యకర్త "చుక్క గంగారెడ్డి" శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కు పిర్యాదు చేశారు. జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారులుగా పని చేసిన రిటైర్డ్ అధికారి వేముల శేఖర్, బదిలీ పై వెళ్లిన ప్రభాకర్, హరి కిషన్, నరేష్ లతో పాటు జగిత్యాల డివిజనల్ పంచాయతీ అధికారిణి కనకదుర్గ, మెట్ పల్లి డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్ లపై వారు నిర్వహించిన విధులపై, వారి విచారణ నివేదికలపై విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు లేదా ఇతర నిఘా విభాగాలచే తగు పటిష్ఠమైన విచారణ జరిపించి జిల్లా ప్రజలకు న్యాయం చేయాలని ఆయన జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ను ప్రత్యేకంగా కోరారు. జిల్లా, డివిజనల్ పంచాయతీ ఉన్నతాధికారులుగా వృత్తి రీత్యా వారికున్న ఉద్యోగ బాధ్యతలను మైమరచి, విధుల పట్ల నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా వ్యవహరించి, రాజకీయ, ఇతర ప్రలోభాలకు తలొగ్గి, తప్పుడు/దొంగ రికార్డులు, తప్పుడు వాంగ్మూలాలు, దొంగ బిల్లులు, పోర్జరీ సంతకాలతో కూడిన ధృవీకరణలు, దొంగ తీర్మానాలు, ఇతరత్రా దొంగ పత్రాలను, బిల్లులను స్వీకరించి, వాటిని ఆమోదించి బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగాన్ని బయటికి పొక్కకుండా కప్పి పుచ్చారని ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కు స్వయంగా వివరించారు. ఈ ఆరుగురు అధికారులు నిధుల దుర్వినియోగాన్ని, అవినీతి - అక్రమాలను మరింత ప్రోత్సహించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు విచారణ కొనసాగుతుండగా మరోవైపు నిధులు డ్రా చేసి దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆవేదనతో జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా కు వివరించారు. భారీ మొత్తంలో అవినీతి - అక్రమాలు కూడా జరిగి ఉంటాయని ఆయన అనుమానాలను వ్యక్తం చేశారు. బుగ్గారం గ్రామ పంచాయతీలో రూ.కోటికి పైగా నిధులు దుర్వినియోగం కాగా, ప్రజా క్షేత్రంలో జరిగిన నామమాత్రపు విచారణలో, ఇతర అభ్యంతరాల ప్రకారం అధికారుల దృష్టికి వచ్చిన దుర్వినియోగం సొమ్ము సుమారు రూ.50,00,000 యాభై లక్షల వరకు రికవరీ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోడానికి జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపాల్సిన బాధ్యత కూడా ఈ జిల్లా పంచాయతీ అధికారులపై ఉన్నదని ఆయన గుర్తు చేశారు.మొట్ట మొదటి విచారణ - రూ.16.14 లక్షలకు షోకాజ్ నోటీసులు -రూ.4.42 లక్షల రికవరీ తేది:17-09-2020న అప్పటి డిఎల్ పీవో ప్రభాకర్ చేపట్టిన మొట్టమొదటి విచారణలోనే బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం బయట పడిందన్నారు. రూ.16,14,585 -00 లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారని 9 ఛలాన్ ల ద్వారా రూ.4,42,761-00 లు రికవరీ కూడా చేశారని పేర్కొన్నారు. కానీ రూ.1,77,761-00 రికవరీ చేయడం జరిగిందని, ఇంకా రూ.80,467 అభ్యంతర వ్యయంగా ఉందని తేది:20-06-2023 న గౌరవ లోకాయుక్త కు పంపిన నివేదికలో జిల్లా పంచాయతీ ఉన్నతాధికారులు తప్పుడు సమాచారం అందజేశారని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తో ఆరోపించారు. నిధుల దుర్వినియోగం సొమ్మును రికవరీ చేసిన 9 చలాన్ల వివరాలను ఈ సందర్భంగా ఆయన మీడియా కు వెల్లడించారు. రాజకీయ ప్రలోభాలతో వీటన్నింటినీ జిల్లా, డివిజనల్ పంచాయతీ అధికారులు కప్పి పుచ్చి జిల్లా కలెక్టర్ ను, గౌరవ న్యాయస్థానాలను సైతం ప్రక్క దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్ లేదా ఇతర నిఘా విభాగాల అధికారులతో సమగ్ర విచారణ చేపడితే మరింత నిధుల దుర్వినియోగం బయట పడడమే కాకుండా, వీరి లోపాలన్నీ కూడా బహిర్గతం అయ్యే అవకాశం ఉందని ఆయన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కు సూచించారు. తేది: 27-11-2020న కలెక్టర్ (పం.వి.) జగిత్యాల నుండి జారీ చేసిన షోకాజ్ నోటీస్ మెమో లేఖ నం.ఎ3/1501/2020-3 పం. ప్రకారం గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా నుండి రూ.5,00,077 లు రికవరీ కావలసి ఉన్నదని దీనిపై ఇప్పటి వరకు ఎన్ని పిర్యాదులు చేసినా పట్టించుకున్న అధికారే కరువయ్యారని కలెక్టర్ ముందు పేర్కొన్నారు. అలాగే 2014 నుండి 2017-18 వరకు జిపి రికార్డులు గత పంచాయితీ కార్యదర్శి మహబూబ్ పాషా ఇప్పటివరకు అప్పగించలేదని అధికారులు గౌరవ లోకాయుక్త కు పంపిన నివేదికలో సూచించారని తెలిపారు. అదే అవకాశంగా భావించి ఆర్ డబ్ల్యు ఎస్ ఎ.ఇ. వివేకానంద్ తప్పుడు వాంగ్మూలం అందజేసి, దొంగ ఎంబి రికార్డులు, దొంగ బిల్లులతో బోర్ వెల్ వేయకున్నా వేసినట్లు రికార్డులు సృష్టించి బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగానికి సహకరించారని జిల్లా కలెక్టర్ కు ఆయన వివరించారు. అదే సాకుతో ప్రస్తుత పాలక వర్గంతో అధికారులు కూడా కుమ్మక్కై పాత పనులను చూయించి దొంగ రికార్డులు సృష్టించి, మళ్లీ కొత్త బిల్లులు చెల్లించినట్లు నిధులు డ్రా చేసి దుర్వినియోగం చేస్తున్నారని ఏండ్లు గడుస్తున్నా అధికారులు రికార్డులు కూడా స్వాధీనం చేసుకోక పోవడం, మహబూబ్ పాషా పై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా విన్నవించారు. నిధుల దుర్వినియోగంపై రెండో విచారణ: జగిత్యాల డివిజనల్ పంచాయతీ అధికారిణి కనక దుర్గ తేది: 28-06-2022న బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగం పై విచారణ చేపట్టారు. ప్రజా క్షేత్రంలో కూడా ఆమె పర్యటించి పనులను పర్య వేక్షించారు. చేయని పనులకు, పాత పనులకు తప్పుడు, దొంగ రికార్డులు సృష్టించి దొంగ బిల్లులతో రెండోసారి నిధులు డ్రా చేసి దుర్వినియోగానికి పాల్పడ్డారని ప్రజా క్షేత్రంలో తేలింది. ఇట్టి నిధుల దుర్వినియోగాలను విచారణ అధికారిణిగా ఆమె కూడా ప్రజల ముందే స్పష్టం చేశారు. సాక్షాత్తు సర్పంచ్ మూల సుమలత యొక్క భర్త మూల శ్రీనివాస్ గౌడ్ ఇట్టి సొమ్ము ను రికవరీ చేసి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని యావత్ ప్రజల ముందు విచారణ అధికారిణి కనకదుర్గ ఎదుట ఒప్పు కోవడం కూడా జరిగింది. కానీ డిఎల్ పీవో కనకదుర్గ పిర్యాదు దారులను, గ్రామస్తులను నమ్మించి మోసం చేసి, వీటిపై పూర్తి భిన్నంగా, తప్పుడు నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేశారని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు ఆరోపించారు. ఇట్టి విషయమై కనకదుర్గ ను సస్పెండ్ చేస్తూ, ఆమెపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని తేది: 28-11-2022 న అప్పటి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు కూడా చేయడం జరిగిందని ఆనాటి పిర్యాదు ప్రతిని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా కు అందజేశారు. ముచ్చటగా మూడో విచారణ : జిల్లా కలెక్టర్ కు గ్రామస్థులు అనేక సార్లు చేసిన పిర్యాదులు, జిల్లా ఉన్నతాధికారులపై లోకాయుక్త లో వేసిన కేసు (పిర్యాదు) మేరకు స్థానికేతర అధికారి అయిన మెట్ పల్లి డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్ తేది: 14-03-2023న విచారణ చేపట్టారు. ఈయన కూడా వాస్తవాలను కప్పి పుచ్చి, గ్రామస్థులు చేసిన అనేక పిర్యాదులను, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోలేదు. విచారణ సమయంలో గ్రామ ప్రజలు ఎంత కోరినా ప్రజా క్షేత్రంలో పనులను ఆయన పర్యవేక్షించలేదు. మొదటి విచారణలో రికవరీ అయిన పూర్తి సొమ్ము వివరాలను, ప్రజల అభ్యంతరాలను తన నివేదికలో సరిగా పేర్కొన లేదు. జిల్లా కలెక్టర్ కు మళ్ళీ %--% మళ్లీ చేసిన పిర్యాదుల అభ్యంతరాలను కూడా తన నివేదికలో వివరించలేదు. గత విచారణలో అప్పటి అధికారులు ఆమోదించారని పేర్కొంటూ వాస్తవ నిధుల దుర్వినియోగాన్ని కూడా దాచి పెట్టారు. అసత్యపు, తప్పుడు వాంగ్మూలాలను సేకరించి సంబంధిత అధికారులను, నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ వారిని కాపాడే ప్రయత్నాలు చేశారు. చట్టానికి విరుద్ధంగా అధిక మొత్తంలో దొంగ వొచర్లు, పోర్జరీ సంతకాల వోచర్లతో జరిగిన లావాదేవీలను సైతంఆయన ఆమోదించారు. ఉన్నతాధికారులను, న్యాయ స్థానమైన గౌరవ లోకాయుక్తను కూడా తప్పు ద్రోవ పట్టించే విధంగా, తప్పుడు, అసంపూర్తి, పలు లోపాలతో కూడిన, స్పష్టంగా లేని నివేదిక అందజేశారు. ఇట్టి విషయం పై కూడా ప్రజా క్షేత్రంలో మరోసారి సమగ్ర విచారణ జరిపించాలని తేది: 20-03-2023 న జిల్లా కలెక్టర్ ప్రజావాణి లో లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను ప్రజలు కోరడం జరిగిందన్నారు. వెంటనే అప్పటి జిల్లా పంచాయతీ అధికారి నరేష్ ను కలెక్టర్ ఆదేశించినా నేటికీ చర్యలు శూన్యం అని చుక్క గంగారెడ్డి జిలాకలెక్టర్ యాస్మిన్ బాషా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మూడున్నర ఏండ్లుగా కొనసాగుతున్న న్యాయపోరాటం గత మూడున్నర ఏండ్లుగా బుగ్గారం జి.పి.నిధుల దుర్వినియోగం పై కొనసాగుతున్న ధర్మ బద్ధమైన, చట్టబద్ధమైన, న్యాయపోరాటంపై నలుగురు జిల్లా పంచాయతీ అధికారులు నివేదికలను, రికార్డులను పరిశీలించి కూడా చట్టపరంగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని, వీరంతా అవినీతికి పాల్పడే ఇలా చేసి ఉండవచ్చని అనుమానంగా ఉందన్నారు. రాజకీయ ప్రలోభాలతోనే, అక్రమ మార్గంలో ఇలా ప్రజలకు, గ్రామానికి తీరని అన్యాయం చేస్తున్నారని, ప్రజల సొమ్ము అయిన ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఈ ఆరుగురు అధికారులపై విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్, లేదా ఇతర నిఘా విభాగం శాఖల అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను వెలికి తీసి బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగం అయిన ప్రజల సొమ్ము మొత్తంను తగు వడ్డీతో సహా రికవరీ చేయాలని, చట్టపరంగా బాధ్యులందరినీ శిక్షించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా కు శుక్రవారం ఇచ్చిన వినతి పత్రంలో చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కొమ్మూరిని కలిసిన లింగాలఘనపురం కాంగ్రెస్ శ్రేణులు



జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగాలఘణపురం మండలం నేలపోగుల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల గుగ్గిల్ల నర్సయ్య, ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, యుత్ నాయకులు గైని ప్రవీణ్, ఆకుల సాయిప్రసాద్, కందగట్ల భాస్కర్, గోలనకోండ నాగరాజు, గుగ్గిల్ల ప్రభాకర్, మైల రాజు, పన్నీరు అరుణ్, నోముల సతీష్ పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల వడ్డెరి సంఘం యూత్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక అధ్యక్షులుగా సూర సాంబరాజు

ఎల్కతుర్తి ఆగస్టు 25 (ప్రజామంటలు)



శుక్రవారం ఎల్కతుర్తి మండల వడ్డెర కుల సంఘం యూత్ కమిటీ వేయడం జరిగినది యూత్ కమిటీ అధ్యక్షులుగా సూర సాంబరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా బొంత రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆలకుంట రాజు సహాయ కార్యదర్శిగా గండికోట పరమేష్, కోశాధికారి వల్లేపు శ్రీకాంత్, అధికార ప్రతినిధి కస్తూరి అంజి, సలహాదారుగా గండికోట సాంబరాజు ఎన్నుకోబడ్డారు. కార్యవర్గ సభ్యులుగా ఆలకుంట లక్ష్మణ్, సూర హరికృష్ణ, గుర్రపు సతీష్, గండికోట రంజిత్, గొల్లన రాజు, గొల్లన అంజి లను ఎన్నుకోవడం జరిగింది.

# దక్షిణ భారత అజ్మీర్ దర్గా ను సందర్శించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్



జమ్మికుంట ఆగస్ట్ 25 (ప్రజామంటలు)


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా లోని దక్షిణ భారతదేశపు ఆజ్మీర్ దర్గా గా పేరుగాంచిన అమీన్ పీర్ దర్గా ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని, అలాగే తెలంగాణ లో కెసిఆర్ మూడవసారి అధికారం లోకి రావాలని కోరుకున్నట్టు తెలిపారు.

# అభివృద్ధిపై పొన్నం ప్రభాకర్ కు అవగాహన లేదు

## - ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ 25 ఆగస్ట్ (ప్రజామంటలు)

శుక్రవారం హుస్నాబాద్ లో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందలేదు అని అనడం విడ్డూరంగా ఉంది, పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు ఎన్ని నిధులు తెచ్చావు, హుస్నాబాద్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటో తెలపాలని సవాలు విసురుతున్న అని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ప్రజలు విశ్వసించే రోజులు పోయాయని గతంలో



కల్లబొల్లి కబుర్లు చెప్పి కాంగ్రెస్ నాయకులు తమ పబ్బం గడుపుకున్నారే కానీ హుస్నాబాద్ అభివృద్ధి గురించి ఏ కోశానా ఆలోచించలేదని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుండి సీఎం కేసీఆర్ నాయకత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చాలా నిధులు తెచ్చి అభివృద్ధి చేశాను, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా నిలబెడుతున్నానని అవి చూసి ఓర్వలేని తనంతో ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడడం వారి వివేకానికి వదిలేస్తున్నానన్నారు. తెలంగాణ గురించి పార్లమెంటులో కొట్లాడిన వ్యక్తిగా వ్యక్తిగతంగా పొన్నం ప్రభాకర్ అంటే గౌరవం ఉందని ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడి అతని వ్యక్తిత్వాన్ని దిగజార్చుకోవద్దని హితవు పలుకుతున్నానన్నారు. అని ఎంఎల్ఎ అన్నారు.

# సమర్ధులైన స్థానిక అభ్యర్ధులే లేరా


## - స్థానికేతరులకే పార్టీలు ఎందుకు అవకాశం ఇస్తున్నాయి



జనగామ ఆగస్టు 25 (ప్రజామంటలు)

జనగామ జిల్లాలో స్థానికులకే ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమివ్వాలని జనగామ జిల్లా బీఎస్పీ ఇంచార్జీ నీర్మాల రత్నం డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ జయంతి వేడుకల సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నీర్మాల రత్నం మాట్లాడారు. బిపి మండల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....మా భూములు మాకే, మా నీళ్లు మాకే, మా కొలువులు మాకే, మా పదవులు మాకేనని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి స్థానికులను విస్మరించి స్థానికేతరులకు పట్టం కడుతున్న తీరు సిగ్గుచేటని, బీఆర్ఎస్ పార్టీలోని స్థానిక నాయకులలో సమర్ధులే లేనట్లుగా స్థానికేతరులకే ఎమ్మెల్యే టికెట్లు కేటాయించడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీపీ మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేసేవిధంగా ప్రభుత్వాలు ప్రయత్నం చేయడం లేదని, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కావాలంటే అది కేవలం బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే సాధ్యమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలతో పాటు, ప్రత్యేకించి జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కేటాయించిన తీరు చూస్తుంటే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కొందరి చేతుల్లో బందీ అయిందనేది స్పష్టమైతుందన్నారు. జనగామ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులలో సమర్ధులైన స్థానిక అభ్యర్థులే లేరా అని ప్రశ్నించారు. స్థానికేతరులకు సీట్లు కేటాయించిన బీఆర్ఎస్ పార్టీ పట్ల స్థానిక నాయకులు ఆలోచన చేయాలని, స్థానికులకు అవకాశాలు ఇవ్వని పార్టీని పాతరపెట్టాలని పిలుపునిచ్చారు. బెహెన్జీ మాయావతి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 70 స్థానాలు బీసీలకు, అది కూడా స్థానికులకే కేటాయించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జనగామ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీ, అగ్రవర్గాల పేదలంతా ఒక్కసారి ఆలోచించి స్థానికేతరులను తరిమికొట్టి స్థానిక నాయకులకు అవకాశమిస్తున్న బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మడిపడిగ చంద్రశేఖర్, జనగామ మండల ఇన్చార్జి జేరిపోతుల మల్లేశం, జనగామ మండల నాయకులు నీలాద్రి, బండ సామ్యూల్, దండే మోహన్, జేరిపోతుల ప్రభాకర్, పులి పవన్, శేఖర్, గంధమాల శ్రీకాంత్ బోట్ల కేశవులు, గంధమాల సుందర్, బంధారపు శ్రవణ్, మారపాక సురేందర్, మిద్దపాక క్రాంతి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పాఠశాల స్వీపర్ల ధర్నా



జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

తెలంగాణ రాష్ట్రంలో గత 61 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ జనగామ జిల్లా కేంద్రాల్లో సమ్మె చేస్తున్న పాఠశాల స్వీపర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో స్వీపర్లు ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో రవీందర్ కి యూనియన్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్ రాపర్తి రాజు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 3200 మంది వివిధ పాఠశాలల్లో స్వీపర్లు పనిచేస్తున్నారని తెలిపారు. గత నలభై ఏళ్ల నుండి పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకపోవడం దారుణమని అన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పాఠశాల స్వీపర్ల న్యాయమైన సమ్మె డిమాండ్ల అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాఠశాల స్లీపర్స్ యూనియన్ (సిఐటియు) జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై. అంజయ్య, జి. అయోధ్య, స్వీపర్ల యూనియన్ జిల్లా నాయకులు జీ. లాలు, టి. రాములు, ఎం. రాములు, అజిత్ ఖాన్, ఈ. అంబాదాస్, మల్లేష్, జి. వెంకటయ్య, ఎండి జావీద్, రాంనర్సయ్య, పరశురాములు, యాదయ్య, కె కలమ్మ, యాదగిరి, యాకయ్య, ప్రమీల, రసూల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపినాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

మహాదేవ్ పూర్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా పోలీసులు ఉదయం 5:00 గంటలకు బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అరెస్టు అయిన వారిలో మండల అధ్యక్షుడు సిరిపురం శ్రీమన్నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి మంథని రాజేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు రామ్ శెట్టి మనోజ్, ఉపాధ్యక్షులు సోన్నారి శ్యాంసుందర్, జోడు సంతోష్, జోగేశ్వరరావు, ప్రణీత్ పలువురు ఉన్నారు.



# ఆర్థిక దివాళా పథకాలు ఇంకెంతకాలం!

ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ, ఎపిల్లో ఇలాంటి దుస్థితి నెలకొంది. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతేడాది కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇ.బ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. బిసిలకు లక్షరూపాయల పథకం, దళితబందు పేరుతో పదిలక్షల పందేరం అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకుకున్నారు. దీనికి ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరుగా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ, కర్నాటకలో ఇలా హామీలు గుప్పింఇ అధికారం పొందారు. కానీ ఇదే సందర్భంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది. ప్రజలే ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి అయినా చట్టం చేస్తారేమోనని భావించాలి. ఇలాంటి విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదని గతేడాదిగా చూస్తున్నాం. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చున్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....


-ఎడిటర్

## వ్యాపారులఆత్యశ.

మాళవరాజ్యాన్ని రత్నశేఖరుడు అనే రాజు పరిపాలిస్తు ఉండేవాడు. అతని మంత్రి సుబుద్ది. ఆ సంవత్సరం ఎండలు అధికంగా ఉన్నాయి, నీటివసతి సరిగా లేనందున కూరగాయలు, ఊల్లిపాయలు, పప్పుదినుసులు వంటివి తక్కువగా పండాయి. దీన్ని ఆసరాగా తీసుకుని మాళవ దేశరాజధాని దళారులు,వ్యాపారులు కూరగాయల, నిత్యావసరసరు కులధరలువిప రీతంగాపెంచారు.ప్రజలు పెరిగిన ధరలను చూస్తూ పాలకులను నిరసించసాగారు. ఈవిషయమై రాజుగారితో ఉదయాన్నే సమావేశమైన మంత్రి "ప్రభు ! పొరుగున ఉన్నఅవంతి రాజ్యంలో చక్కటి నీటివసతి ఉన్నందున వారికిఎల్లవేళలా వేసిన పంటలు పండుతూ అధిక దిగుబడులు ఇస్తున్నాయి. మన రాజ్యంలోని రాజధానిలో నీటివసతి తక్కువ ఉన్నందున కాయకూరలు, ఉల్లిపాయలు వంటి నిత్యావసరాలు ఈఏడు తక్కువగా పండాయి.దీన్ని ఆధారం చేసుకుని మనపై ప్రజలలో వ్యతిరేకత కలిగేలా, కొందరు దళారులు, వ్యాపారులు అధిక ధరలకు అమ్మసాగారు. ఇలా ధరలు పెరిగినప్పటికి, పండించిన రైతులకు మాత్రం గిట్టుబాటు ధర దక్కడంలేదు. ప్రజలతో పాటు రైతులు ఇబ్బంది పడుతున్నారు. అందుకే ప్రజలు మన పాలనపై నిరసన తెలియజేస్తున్నారు. తమరు తక్షణమే ఏదైనా సముచిత నిర్ణయం తీసుకోకుంటే ప్రజలు ఇబ్బంది పడతారు."అన్నాడు.

ఆలోచించిన రత్నశేఖరుడు, తన స్వహస్తలతో లేఖ రాసి, మంత్రి చేతికి అందించి ఏమి చేయాలో వివరించాడు. అదే రోజు రాజవారి కోటనుండి మేలిరకం ధాన్యం బస్తాలు, కొన్ని విలువైన బహుమతులు అవంతి రాజ్యానికి బయలుదేరాయి.

తమ దేశ ప్రజలు నిత్యావసరవస్తుల అధిక ధరలతో సతమతం అవుతుంటే పట్టించుకోకుండా, పొరుగుదేశమైన అవంతి రాజుకు మేలిరకం ధాన్యం, విలువైన బహుమతులు పంపడంపై ప్రజలు మండిపడ్డారు. రొండో రోజు వేకువనే మాళవ దేశం రాజుగారికి విలువైన బహుమతులతోపాటూ అధిక సంఖ్యలో కాయకూరలు, ఉల్లిపాయలు, పప్పుదినుసులు వంటి నిత్యవసరసరుకులతో ఉన్నఎడ్ల బండ్లు మాళవరాజ్యంలో, అవంతి రాజ్యం నుండి ప్రవేశించాయి. తక్కువ ధరలకు ప్రజలకు కావలసిన వస్తువులను వారు అమ్మసాగారు. మాళవ రాజధాని ప్రజలంతా సంతోషంగా తమకు కావలసిన వస్తువులను వారి వద్ద నుండి కొనుగోలుచేస్తూ, ,రాజుగారు తమ అవసరాలు గుర్తించి,అవంతి రాజ్యం నుండి సరుకులు



తెప్పించి,సరైన ధరకు అమ్మించడం వలన మాళవ రాజధాని ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. నిన్నటి రోజు నిరసించిన ప్రజలే నేడు వేనోళ్ళ పొగడసాగారు.

రైతులే స్వయంగా న్యాయమైన ధరకు గిట్టుబాటు కలిగే ధరకు అమ్ముకునేందుకు దేశం అంతటా రైతుల వ్యాపారకేంద్రాలు ప్రారంభించాడు. వ్యవసాయ ఉత్పత్తులలో దళారి వ్యవస్తను నిషేధించాడు.

అలాచేయడంవలనరైతులు,ప్రజలుసంతోషంవ్యక్తంచేసారు.

అధిక ధరలకు అమ్మిన తమకు మొదటికే మోసంలా నష్టపోయిన మాళవదేశ రాజధాని దళారులు, వ్యాపారులు సమావేశమై, తమ అత్యాశ నిలువునా తమందరిని ముంచిందని, ఇకపై ఎన్నడు ప్రజలకు ఇబ్బంది కలిగేలా, అనుచితంగా ధరలు పెంచకూడదని నిర్ణయం తీసుకున్నారు. తమ అత్యాశకు రత్నశేఖర మహరాజు తెలివిగా బుద్ధి చెప్పాడని వారంతా తెలుకున్నారు.

బెల్లంకొండనాగేశ్వరరావు. చెన్నై

హామి :ఈకథనాసొంతరచన. ఏభాషలోనూ ఏమాధ్యమంలోనూ ఇప్పటివరకు ప్రచూరింపబడలేదు.

## సాహితీ వట వృక్షం జువ్వాడి గౌతమరావు

### కరీంనగర్ సాహితీ వేత్త గౌతమ రావు యాదిలో

ఆయన ఒక సాహితీ పట వృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీ వేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్ లో సాహితీ సౌరభాలు గుబాళించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీ వేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి.



జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – ఆగస్టు 24, 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వ విద్యాల యంలో బీఏ ఎల్ఎల్బీ పట్టా పుచ్చు కున్నాడు. పీవీ నరసింహా రావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారా చార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్టులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్ లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచు కొన్నాడు.

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, ఆయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలం తోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. "కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి.

నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాల న్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి. నారాయణ రెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానం తోను గడిపాడు. జనతా పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు.

ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్య పీఠం ఆయనకు అంకితం చేసింది. 2012 ఆగస్టు 24న కరీంనగర్ సాహితీ వట వృక్షం నెలకొరగగా, 25న ఆయన అంత్యక్రియలకు సాహితీ దిగ్గజాలు, సాహిత్యాభి మానులు, ఆయన బంధు బాందవులు హాజరై ఘన నివాళులు అర్పించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## ఇథియోపియా లో సంకట పరిస్థితులు



ఇధియోపియా ఆఫ్రికా ఖండంలో ఉన్న దేశం. ఇది ప్రధానంగా వ్యవసాయ దేశం. కాఫీ ప్రధానమైన పంట. వాటితోనే ఆదేశ ఆర్థిక స్థితి ముడిపడి ఉంది. ప్రధాన ఎగుమతులు నూనెగింజలు, కాఫీ, చర్మాలు మొదలైనవి. వ్యవసాయిక దేశామైన ఆకలి కేకలు అక్కడ మిక్కుటం. దాదాపు పన్నెండు లక్షల మంది పిల్లలు పౌష్టిక ఆహారం వల్ల పలు ఇబ్బందులు పడుతున్నారు. ఆహారం లభించక కొంత మంది మృత్యు వాత పడుతున్నారని ఐక్యరాజ్య సమితి ప్రతినిధి వెల్లడించారు. ఇది ఈనాటిది కాదు. 2020లో కూడా ఇటువంటి పరిస్థితులే సంభవించాయి. ఆనాడు ఫెడరల్ ప్రభుత్వానికి, టిగ్రే పీపుల్స్ ఫ్రంట్ దళలా మధ్య పోరు ప్రారంభించినప్పటినుంచి ఆహార సంక్షోభం ముదిరింది.

అదే నేడు పరాకాష్టకు చేరింది. దేశమంతటా ఆహార కొరత ఉండటం ఆదేశాన్ని చాలా వరకు అస్థిర పరచింది. చివరకు ఆఫ్రికా యూనియన్ కృషి వలన రెండు దళాలు కలసిపోయాయి, ఘర్షణ సమసి పాయింది. రెండు దళాలు శాంతి ఒప్పందం చేసుకుని ముందుకు సాగినా పరిస్థితి లో మార్పు లేదు. ప్రస్తుతం అక్కడ ఆహార కొరతే కాకుండా, వివిధ వ్యాధి గ్రస్తులు కూడా ఉన్నారు. కలరా, మలేరియా ప్రజల కు ప్రాణాంతకంగా మారింది. ఇది విషమించకుండా చూస్తామని, వివిధ వ్యాధి న పడిన వారికీ సత్వర సహాయం అందిస్తున్నామని ఐక్యరాజ్య సమితి ప్రతినిధి స్టేపిన్ దు జారి క్ చెప్పారు..

ఇధియోపియాలో ఆహర కొరత, ఆకలి కేకలు వినిపించకుండా చర్యలు తీసుకుంటామని ఐక్యరాజ్య సమితి భావిస్తోంది. ఇందుకు ఐక్యరాజ్య సమితి సంస్థలు కూడా తీవ్ర స్థాయిలో కృషి చేస్తోందని, త్వరలోనే అన్ని పరిస్థితులు చక్కబడుతాయాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇధి యోపియాలో పిల్లల విషయంలో అక్కడి ప్రభుత్వం వారికీ పౌష్టిక ఆహారం అందించాలని నిర్ణయించింది. ఎందుకంటే అక్కడ బాగా పండేది వరి, గోధుమ. అయితే కాఫీ పంట ద్వారా గణనీయమైన లాభం గడిస్తోంది. ఆర్థిక సాధనకు కృషి చేయాలని అక్కడి ప్రభుత్వ నిర్ణయం. ఇధియోపియాలో ఎక్కువగా సి దా మా, అఫర్, అంహార ఓరోమియా ప్రాంతాలలో పరిస్థితులు చాలా దయనియంగా ఉన్నాయని తెలుస్తోంది.

పిల్లల పౌష్టిక ఆహారానికి ఓ కార్యాచరణ రూపొందిస్తున్నామని, ఇధియోపియాలో అందరికీ ఇక ఆహారం అనే మిషతో ముందుకు సాగుతామని, అక్కడి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆకలి కేకలు ఈ నాటివి కావని చాలా వరకు ఆఫ్రికా ఖండలలో కొన్ని దేశాలలో ఈ పరిస్థితి దాపురించిందని తెలుస్తోంది.

వర్షాభావం కూడా పంటలకు అనుకూల పరిస్థితులు లేవని, చాలా చోట్ల పంటలు ఎండి పోవడం, తద్వారా పంట నష్టం జరుగుతోంది.

ఆఫ్రికా యూనియన్ సమాఖ్య ఇధియోపియాలో పిల్లలందరికి మంచి ఆహారం ఇవ్వాలని కోరింది. అందుకు ఐక్యరాజ్య సమితి సంస్థలు కూడా ముందుకు రావడం ముదావహం. ఈ చర్యలన్నీ సక్రమంగా తీసుకంటే ఇక ఇదియోపియాలో ఆకలి అనే మాట వినిపించదు.

-కనుమ ఎల్లారెడ్డి, పౌరశాస్త్ర అధ్యాపకులు, తాడిపత్రి,93915 23027.

## వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి..



తెలంగాణ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రుతుపవనాల ప్రభావం అధికంగా ఉంది. దీంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. అదేసమయంలో సీజనల్ వ్యాధుల పట్ల కూడా మరింత జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని వైద్య నిపుణులు కోరుతున్నారు. ముఖ్యంగా స్ట్రీట్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలంటున్నారు. సాధారణంగా వర్షాకాలంలో ఓ కప్పు గరం గరం చాయ్, ఒక ప్లేట్ పైపింగ్ వేడిగా ఉండే క్రిస్పీ పకోడాలు, లేదా వేడి మరియు కారంగా ఉండేవి, లేదా కరకరలాడే పానీ పూరీలను తినాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. బయట కురుస్తున్నప్పుడు వేడి వేడి స్నాక్స్‌లో మునిగిపోవాలనే ప్రేరణ సహజ ధోరణి. కానీ, ముఖ్యంగా వర్షాకాలంలో వ్యాధులు ప్రబలుతున్నప్పుడు ఆ రోడ్డుపక్కన ఉండే వంటకాలు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని పోషకాహార నిపుణులు భావిస్తున్నారు. ఉష్ణోగ్రతలో తగ్గుదల ఉన్నప్పుడు, వెచ్చదనాన్ని అందించే ఆహార పదార్థాల కోసం కోరికను అర్థం చేసుకోవచ్చు. కానీ, రోడ్డు పక్కన ఉన్న చాలా తినుబండారాల్లో పరిశుభ్రమైన తయారీ లేకపోవడంతో మీరు తినే వాటిపై నిఘా ఉంచడం చాలా ముఖ్యం అని యశోద హాస్పిటల్స్ చీఫ్ న్యూట్రిషనిస్ట్ సుజాత స్టీఫెన్ ఆర్‌డి చెప్పారు. "వర్షాకాలంలో వీధి ఆహారాన్ని వీలైనంత వరకు నివారించండి ఎందుకంటే ఇది అపరిశుభ్రంగా మరియు సులభంగా కలుషితమవుతుంది. ముడి పదార్థాలను సరిగ్గా నిల్వ చేయకపోవడం మరియు శీతలీకరణ లేకపోవడం తీవ్రమైన అనారోగ్యాలకు దారి తీస్తుంది. రోడ్‌సైడ్ స్టాల్స్‌లో బ్యాక్టీరియా ఓవర్‌లోడ్‌ను ఎదుర్కోవటానికి ప్రతి ఒక్కరికీ అధిక రోగనిరోధక శక్తి ఉండదు' అని పేర్కొన్నారు.సాధారణంగా కొన్ని ఆహార పదార్థాలను నిర్దిష్ట ఉష్ణోగ్రతల వద్ద ఉడికించి ఉంచాలి. చాలా మంది ఆహార విక్రేతలు ఈ నియమాలకు కట్టుబడి ఉండరు కాబట్టి, ఇది ఒక వ్యక్తిని అనేక ఆరోగ్య సమస్యలకు గురిచేస్తుంది. 'ఎక్కువ సేపు మిగిలిపోయిన లేదా ఎక్కువసేపు ఉడికించని ఆహారాన్ని తినవద్దు. గ్రిల్డ్, హాఫ్-బాయిల్డ్, సాట్ మరియు బ్లాంచింగ్ వంటి వంట పద్ధతులతో కూడిన ఆహార పదార్థాలు ప్రమాదాన్ని కలిగిస్తాయి' అని వారు పేర్కొన్నారు.

ప్రజా మంటలు

రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్దంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమెయిల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

## యోధా హాస్పటల్ ఉచిత ఆరోగ్య శిబిరం



**మహాదేవ్ పూర్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూరు మండల కేంద్రంలో ని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో యోధ హాస్పటల్ భూపాలపల్లి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు రక్త పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా అందజేశారు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు సేవ చేయాలని ఆలోచనలతో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని ఏది చేసినా ప్రజలకు మేలు జరిగితే చాలునని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు విద్యాసాగర్ ఎంబిబిఎస్ పృధ్వి ఎంబిబిఎస్ డిసిహెచ్ సేవలు అందించారు.



చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో గత 25 నుండి బస్టాండ్ సమీపంలో ఎస్సీ కాలనీ లోనికి త్రాగునీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సంబంధింత అధికారుల స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సనత్ నగర్ సీటుకు మర్రి ఆదిత్య రెడ్డి దరఖాస్తుభారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 25 ( ప్రజామంటలు)**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సనత్ నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఎంసీఆర్ఎఫ్ ఛైర్మన్, టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్య రెడ్డి శుక్రవారం తన దరఖాస్తు సమర్పించారు. సనత్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీభవన్ చేరుకొని అప్లికేషన్ అందజేశారు. ఈ సందర్భంగా మర్రి ఆదిత్య రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... తాత దివంతగ మాజీ సీఎం, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి ప్రాతినిథ్యం వహించిన నియోజకవర్గం నుంచే బరిలోకి దిగి విజయం సాధిస్తానని, సనత్ నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. తాత ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అన్నలా తోడుంటానని భరోసా ఇచ్చారు. దగాకోరు విధానాలతో నియోజకవర్గాన్ని నాశనం చేసిన తలసానిని ఓడించి, ప్రజాపాలనను అందుబాటులోకి తీసుకొస్తానని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో నియోజకవర్గ ప్రజలంతా ఆశీర్వదించి, అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎన్. విఠల్, త్రికాల మనోజ్, శైలేష్, నసీర్ (అడ్డు), కృష్ణ యాదవ్, రమాదేవి, చక్రం ప్రభాస్, నర్సింహ్మా, ఖాజా, రమణ, శివకుమార్ లాల్, సిద్ధిఖ్ ఖాన్, సాయి, ప్రవీణ్, ఎం. రాజు, ఎం. నవీన్ రాజు, గోవిందరాజు, వీఎస్ నారాయణ, శ్రీనివాస్ ముదిరాజ్, బి. రమేశ్, సి. సురేశ్, జగదీశ్, విలాస్, శ్యామ్, బసవరాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ జూనియర్ కాలేజ్ లో షీ టీం, ఏహెచ్టీ యూ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పోక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంక్ ఖాతాదారుల విశ్వాసమే మా ప్రగతి సిఈఓ వనమాల శ్రీనివాస్



**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

గాయత్రి బ్యాంక్ ఖాతాదారుల విశ్వాసంతో ప్రగతి సాధిస్తున్నదని ముఖ్య కార్య నిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాయత్రి బ్యాంక్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా బ్యాంకు అభివృద్ధి సేవలు, ఆర్థిక విషయాలపై వివరించారు. బ్యాంకింగ్ రంగంలో సత్వర నమ్మకమైన సేవలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలతో అభివృద్ధి పథంలో సాగుతూ మల్టీ స్టేట్ బ్యాంకుగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మొత్తం 30 బ్రాంచ్ లతో విస్తరించగా మరో ఆరు బ్రాంచీలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు .ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 12 నూతన బ్రాంచీలను ఏర్పాటు చేయుటకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఈ బ్రాంచీలను మార్చి 2024 లోగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం 42 బ్రాంచీలకు చేరుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో రెండు బ్రాంచిలతో పాటుగా జిహెచ్ఎంసి పరిసర ప్రాంతాలైన నాగారం , జవహర్ నగర్, నార్సింగి, మణికొండల యందు, మంచిర్యాల జిల్లాలో బెల్లంపల్లి, మందమర్రి పట్టణాలు. ఖమ్మం జిల్లా యందు ఖమ్మం ఖానాపురం హవేలీ పట్టణాలు. పెద్దపెల్లి జిల్లా యందు పెద్దపల్లి పట్టణము సంగారెడ్డి జిల్లా యందు సంగారెడ్డి పట్నం యందు మొత్తం 12 బ్రాంచీలకు అనుమతులు లభించినట్లుగా తెలిపారు. ప్రస్తుతం 374 మంది ఉద్యోగులకు అదనంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 160 మందికి నూతనంగా ఉద్యోగాల కల్పన జరుగుతున్నట్లు తెలిపారు. అన్ని రకాల లేటెస్ట్ టెక్నాలజీ ఆధారిత సేవలను అందుబాటులోకి తెస్తూ గణనీయమైన వినియోగదారుల బేస్ ను ( 7.02 ) లక్షల క్లైమ్ టెల్ బేస్) సాధించడంతోపాటుగా 44. 02% సరాసరి సాలు సరి వృద్ధిని సాధించడం జరిగినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1367.57 కోట్ల డిపాజిట్లు రూపాయలు 971 కోట్లు రుణ నిలువ కలిగి రూపాయలు 2339 కోట్ల వ్యాపారాన్ని కలిగి 7.02 లక్షల మంది ఖాతాదారులను కలిగి తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ బ్యాంకులలో రెండవ స్థానంలో మరియు రెండు తెలుగు రాష్ట్రాలలో మూడవ స్థానంలో ఉన్నామని తెలియజేశారు. ఎప్పటికప్పుడు సమకాలీన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ రాష్ట్రంలోని సహకార అర్బన్ బ్యాంకింగ్ వ్యవస్థలోనే ప్రధమంగా పూర్తిస్థాయిలో ఏఈపిఎస్, ఈ కేవైసీ, యూపీఐ మొబైల్ బ్యాంకింగ్, ఐఎం పిఎస్ ఆన్లైన్ సౌకర్యం (కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్) ఎస్ఎంఎస్ బ్యాంకింగ్, ఆర్టి జి ఎస్/ నెఫ్ట్,, ఏటీఎం, ఏపీ బిఎస్, సిటిఎస్ క్లియరింగ్, ఏసి హెచ్ డెబిట్, ఏసిహెచ్ క్రెడిట్, మైక్రో ఏటీఎం వంటి డిజిటల్ సేవలను వినియోగదారులకు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొంటున్నట్లు తెలిపారు. సమావేశంలో బ్యాంక్ అధికారిణి శ్రీలత, సభ్యులు రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేత తన గూర్చి వక్రీకరించి మాట్లాడటం సరికాదు :ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

ప్రతిపక్ష నేత సీనియర్ లీడర్లు వక్రీకరించి మాట్లాడుతున్నారు. ప్రశ్నించే దాంట్లో నిజాలు కూడా ఉండాలే. ఆయన మాట్లాడిన మాటలు ఆయన స్థాయికి తగదు అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఉద్దేశించి అన్నారు. అభ్యర్థి ప్రకటనతో పాటు బిఆర్ఎస్ హైకమాండ్ అభ్యర్థులకు కోట్లు ఇచ్చారని ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. తమకు హైదరాబాద్ లో ఆస్తులున్నాయి. వందల ఎకరాల భూమి ఉండే అన్ని తెలిసి జీవన్ రెడ్డి అసత్యాలు మాట్లాడటం సరి కాదన్నారు. పది సార్లు పోటి చేసింద్రు.. ఎమ్మెల్యే గా ఓడిపోతే ఎమ్మెల్సీ గా పోటీ చేసింద్రు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోట్లు పెట్టీ ఆడ్స్ ఎలా ఇచ్చారు. అంత మొత్తంలో డబ్బు మీకు ఎలా వచ్చింది అని అడిగారు. ఇందిర గాంధీని తిట్టి రాజకీయాల్లోకి వచ్చారు జీవన్ రెడ్డి. ఇందిరా గాంధీ చనిపోయాక కాంగ్రెస్ పార్టీ లో చేరి నీతి సూక్తులు వల్లించడమా..? ప్రశ్నించారు. ఎన్టీఆర్ బిక్ష పెడితే నాదెండ్ల భాస్కరరావు చెంతన చేరింది నిజం కాదా..? అన్నారు. డబ్బులు లేకుండానే ఓట్లు అడిగిండ్ల.. డబ్బు ముట్టరు.. పైసలు ఇవ్వరా అంత సత్తే వంతులా మీరు మీ పార్టీ..? ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు గంటల ఉచిత కరెంట్ ఇచ్చి ముప్పు తిప్పలు పెట్టిండ్లు. రుణ మాఫీ వచ్చింది మిత్తికి పోయిందని అబద్ధపు ప్రచారం. మీకు రుణ మాఫీ కాలేదా..? పత్రిక



ముఖంగా ప్రకటించాలని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రుణ మాఫీ, రైతు బంధు, రైతు భీమా ఉందా.? అని సూటిగా ప్రశ్నించారు. రోజు మీటింగ్ లు పెట్టి ఆరోపణలు చేయటం అయన స్థాయికి సరి కాదన్నారు.. ఇటీవల నర్సింగాపూర్ లో మాస్టర్ ప్లాన్ ను రద్దు పరిచినా కూడా అబద్దాలు చెప్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అర్బన్ జెడ్పిటిసి మహేష్, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సీనియర్ నాయకులు దావ సురేష్, రౌతు గంగాధర్, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, రైతు బందు మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్, సర్పంచ్ ప్రకాష్, మతిన్, నాయకులు తదితరులు ఉన్నారు.

## 'బంధు స్కీములు' కాదు, భవిష్యత్ కావాలి బహుజన రాజ్యంతోనే బడుగుల బతుకుల్లో మార్పు నక్క విజయ్ కుమార్



**గొల్లపల్లి ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

బహుజన్ సమాజ్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి నక్క విజయ్ కుమార్మండల అధ్యక్షులు కల్లెపెల్లి తిరుపతి, మండల నాయకులు విల్సన్, అర్జున్ ల ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో చేపట్టిన మూడవ రోజు గడప గడపకు గజరాజు కార్యక్రమంలో భాగంగా ఆయా పార్టీలల్లో పని చేస్తున్న నాయకులు కార్యకర్తలు డాక్టర్ ఆరెస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన పనివిధానం నచ్చి పెద్దఎత్తున బహుజన్ సమజ్ పార్టీలో చేరారు వారందరికీ విజయ్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ.... గతంలో ప్రవీణ్ కుమార్ గురుకులాల సెక్రటరీగా ఉన్నప్పుడు తాను బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మరియు అగ్రవర్ణాల్లో ఉన్న పేద పిల్లలకు తను చేసిన సేవలు ఎంతో గొప్పవని, తినడానికి తిండిలేని నిరుపేద బిడ్డలను అమెరికా లండన్ లాంటి గొప్పగొప్ప దేశాలకు ఉన్నత విద్యాకోసం పంపించడం జరిగింది. కేవలం ఒక ప్రభుత్వ ఉద్యోగిగా తొమ్మిది సంవత్సరాల కాలంలోనే నిరుపేద విద్యార్థులకు అంత మేలు చేయగలిగితే.., నిజంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బడుగు బలహీన అట్టాడుగు వర్గాల్లో పేదరికం అనేదే లేకుండా చేస్తాడని కొనియాడారు ఆధిపత్య పార్టీల నాయకులు ఎలక్షన్ రాగానే రావడం మీకు పింఛను, రైతు బంధు, దళిత బంధు, బిసి బంధులంటూ ఆశలు చూపి మా అభివృద్ధిని బొందబెట్టి, మా ఓట్లను దండుకొని పోవడం రివాజుగా మారిందన్నారు. మెజారిటీ ప్రజలైన నిరుపేదల జీవితాలను మార్చుటకు ఇంతవరకు ఏ ఆధిపత్య పార్టీ కూడా చిత్తశుద్ధితో ఒక నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించలేదని వాపోయారు. పేద వర్గాల ప్రజలను సంపన్న వర్గాలుగా తీర్చిదిద్దె దూరదృష్టి కలిగిన నాయకుడు ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో పనిచేయడం మాకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికై ఎస్సీ కార్పొరేషన్ నిధులను మరియు బీసీ సబ్ ప్లాన్ నిధులను కనీసం 20% కూడా ఈ ప్రభుత్వం ఖర్చు చెయ్యకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల నిధులనన్నింటిని పాలకులు దోచుకొని ఫామ్ ఫార్మ్ హౌజులు కట్టుకొని వాళ్ళు మాత్రమే అపార కుభేరులు అవుతున్నారని పాలకులపై మండి పడ్డారు. మనకు బంధులు కాదు మన పిల్లల బ్రతుకులు మార్చే, మంచి భవిష్యత్తునిచ్చే ఇంటర్నేషనల్ స్టాండర్డ్ పాఠశాలలు కావాలి. ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. అంతేకానీ బడుగు బలహీనులను బర్రెలు కాసుకో, గొర్రెలు కాసుకో అని ప్రలోభపెట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ రాష్ట్రంలో 12 శాతం జనాభా ఉన్న యాదవులకు తగిన విధంగా ఎమ్మెల్యే టికెట్లు కేటాయించక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు. జరుగుతున్న మోసాన్ని విజయ్ కుమార్ మాటలలో తెలుసుకున్న గ్రామ ప్రజలు రానున్న రోజుల్లో బిఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓట్లేసి భారీ మెజారిటీతో ధర్మపురి గడ్డపై నీలి జెండాను ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల అధ్యక్షులు గజ్జెల స్వామి మరియు గ్రామస్తులు చిర్ర దుబ్బరాజం, మారంపల్లి మల్లయ్య, కనుక శ్రీనివాస్, గజ్జల దుబ్బయ్య, మారంపల్లి శ్రీనివాస్, మారంపల్లి ఉదయ్ కుమార్, కనుక నవీన్, నక్క గంగరాజు, మారంపల్లి రమేష్, మారంపల్లి పోచయ్య, మారంపల్లి రాజేష్, మారంపల్లి రాజు, మారంపల్లి అభి, గడుగు పాల్, మారంపల్లి విక్రం, కనుక రమణ, కుంటాల రమేష్, రేగుంట కార్తీక్, గడుగు దినేష్, మారంపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు - బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్




**జమ్మికుంట ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

బిజెపి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలక్టర్ ఆఫీస్ ముట్టడికి వెళు తున్న బిజెపి శ్రేణులను జమ్మికుంట పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అనేక రకాల హామీలు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా వైఫల్యం చెందాడని జీడి మల్లేష్ తీవ్రంగా మండిపడ్డాడు. తెలంగాణ ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని, తెలంగాణ ప్రజలు ఉద్యమాలు చేసి, అనేకమంది ఉద్యమకారులు ఆత్మబలిదానాలు చేసుకుంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు మొతే స్వామి, కార్యదర్శి మొడం రాజు, ఓబిపసి మోర్చ అధ్యక్షుడు బూరుగుపల్లి రాము, గరిగంటి శ్రీధర్. రాచపల్లి రాజకుమార్, గిరవేణి ఐలయ్య. గుండ్ల రాజ్ కుమార్, ఉయ్యాల రాకేష్, సింకిశాల తిరుపతిరావు, యాద అనిల్ వాసాల మల్లేష్, ఏంగళ రాజమౌళి, ఏంగళ రాజు బిజెపి నాయకులు ఉన్నారు.

## చంద్రయాన్ %--%3 సక్సెస్ పట్ల విజయోత్సవాలు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

చంద్రయాన్%--%3 ప్రయోగం విజయవంతం కావడంతో సర్వత్రా సంబరాలు జరుపుకుంటున్నారు. బన్సీలాల్ పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీలో శుక్రవారం బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కాలనీలోని బాబు జగ్జీవన్రామ్, డా.బీఆర్ అంబేడ్కర్ ల విగ్రహాల వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్ర వేత్తలకు శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ నాయకులు నాగులపల్లి మల్లేశ్, మురళీ, వెంకటేష్, కాలనీ చిన్నారులు పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ స్థానానికి మరోమారు భారాస నుండి పోటీ చేయనున్న డా. సంజయ్ కుమార్ ను కలిసి అభినందించిన భారాస నాయకులు పోతారం ప్యాక్స్ ఛైర్మన్ సాగర్ రావు, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్



జగిత్యాల డిఆర్డిఏ గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ డిఆర్డిఏ నరేష్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేత.



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని స్థానిక శివ గాయత్రి అనాధ వృద్ధాశ్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, ఓబిసి మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బిజెపి నాయకులు ఎలగందుల శేఖర్, జుంబర్తి దివాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో సమీక్ష సమావేశం అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్



**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎక్సపెండిచర్ ఎన్నికల్లో నగదు, మద్యం, ఉచితాలు మొదలైన వాటి పంపిణీపై పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు/సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రాబోయే ఎన్నికల నేపథ్యంలో. 20- కోరుట్ల,. 21- జగిత్యాల 22- ధర్మపురి నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ఎక్సైజ్, పోలీస్, ఎల్ డి ఎం, ఆర్డిఓ, ఈఆర్ఓ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎన్నికల సమయంలో అధిక మొత్తంలో నగదు, మద్యం, డ్రగ్స్/మాదక ద్రవ్యాలు, విలువైన లోహాలు/నగలు, ఉచితాలు మొదలైనవి వాటిపై తనిఖీలపై దృష్టి సారించాలని అనేక ఖాతాలకు అసాధారణంగా అధిక సంఖ్యలో ఆన్‌లైన్/డిజిటల్ పరివర్తనలు, ఎక్కువగా చిన్న డినామినేషన్‌లు, పోలింగ్ తేదీకి 6 నెలల ముందు బ్యాంకుల ద్వారా ప్రారంభమవుతాయి. వాటిపై ఎల్ డి యం దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర సరిహద్దును పంచుకునే నియోజకవర్గం మరియు/ లేదా పొరుగు రాష్ట్రం/యూటీ మరియు/ లేదా దేశంతో అంతర్జాతీయ సరిహద్దును గత ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకున్న చరిత్ర లేదా ఇతర సంఘటనల ఆధారంగా ఈఎస్సి గా గుర్తించబడుతుంది. వాటిని ఒకసారి పర్యవేక్షించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత సంబంధిత ఎక్సైజ్, పోలీస్ ఎల్ డి యం ఆర్డిఓ ఈఆర్ఓలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ గుర్తులు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో నిర్వహించడం జరిగింది. సందర్భంగా విద్యార్థులకు మోటర్ వాహనాల చట్టం గురించి పోలీస్ చట్టాల గురించి తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు అని రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించ లని ఖచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటించినట్లయితే చాలా వరకు రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చు అని తెలియ చేయడం జరిగింది. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపే వారికి డాక్యుమెంట్స్ లేకుండా వాహనాలు నడిపే వారికి, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి,ఈ- చాలన్ ద్వారా ఫైన్ లు వేయడం జరుగుతున్నదని తెలిపినారు. మైనర్ గా ఉన్నప్పుడు వాహనాలను నడప రాదని వాహనాలు నడిపేటప్పుడు ఏదైనా ప్రమాద సంభవిస్తే తల్లిదండ్రులతో పాటు నడిపిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా ట్రాఫిక్ నియమాలకు సంబంధించిన వీడియోలను చూపించడం జరిగింది. అనంతరం ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ లో గల ట్రాఫిక్ గుర్తులను, సిగ్నల్స్ యొక్క ఉపయోగాల ను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్రం, ఆర్ఎస్ఐ కృష్ణ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, 40 మంది విద్యార్థులు, పాల్గొన్నారు.



జగిత్యాల లోని శ్రీ భక్త మార్కండేయ మందిరంలో వరలక్ష్మీ శుక్రవారం పురస్కరించుకుని కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాతలు, భగవత్ బంధువులు



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణిప్రవీణ్

# గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

### - 13 కిలోల పచ్చి గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం



**కోరుట్ల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

నిందితుల వివరాలు: ఏ1) అనిస్ ఖాన్, గులుస్తానగర్, అమరావతి జిల్లా, మహారాష్ట్ర., ఏ2) ఫిరోజ్ ఖాన్ అంకర్ నగర్, అమరావతి జిల్లా, మహారాష్ట్ర., ఏ3) ఫిరోజ్ ఖాన్ తుగావ్ పిప్రి గ్రామం, చందూర్ బజార్, అమరావతి జిల్లా, మహారాష్ట్ర.తేదీ: 24-08-2023 సాయంత్రం అందాద 5 గంటలకు కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్ మరియు ఎస్ఐ కిరణ్ కుమార్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ కేశవ్, సాగర్ కోరుట్ల శివారులోని వెటర్నరీ కాలేజీ ముందుగల ఖాళీ స్థలంలో వాహనాలు తనిఖీ చేయుచుండగ ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద రీతిలో రెండు మోటార్ సైకిల్ మీద వెళ్తుండగా అనుమానించి పట్టుకొనబోగ తప్పించుకొనుటకు ప్రయత్నించగ వెంటపడి పట్టుకొని పంచుల సమక్షంలో పరిశీలించి చూడగా మూడు తెల్లని బట్ట సంచి లో పచ్చి గంజాయిని ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సా రాష్ట్ర సరిహద్దులో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసుకొని మహారాష్ట్ర లోని అమరావతి లో ఎక్కువ ధరకు అమ్మి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మొత్తం 13 కిలోల పచ్చి గంజాయిని , 5 కిలోల గంజాయిని ఎ1 నిందితుడు అయిన అనిస్ ఖాన్ తన మోటార్ సైకిల్ సీట్ కవర్ పైన పెట్టుకుని దానిపైన గోధుమ కలర్ కలిగిన బూర్ బూర్ బట్టలాంటి సీట్ కవర్ కింద ఉంచి కప్పి దానిపైన అనిస్ ఖాన్ కూర్చుండి మోటార్ సైకిల్ నడుపుచున్నాడు అదేవిధంగా మరొక మోటార్ సైకిల్ మీద ఏ2 నిందితుడు ఫిరోజ్ ఖాన్ తండ్రి: ఖదిర్ ఖాన్ మరియు ఫిరోజ్ ఖాన్ తండ్రి: ఇస్రాయిల్ ఖాన్ అను ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై వెళ్తూ వారి నడుముకు తెల్లని బట్ట సంచిలో ఏ2 నిందితుడు ఫిరోజ్ ఖాన్ 5 కిలోలు పచ్చిగంజాయిని తెల్లని బట్ట సంచిలో కట్టి అట్టిది ఎవరికి కనపడకుండ పొట్ట చుట్టూ పొట్ట లాగా ఉండుటకు గట్టిగా కట్టుకొని మరియు ఏ3 నిందితుడు ఫిరోజ్ ఖాన్ కు తెల్లని బట్ట సంచిలో 3 కిలోల పచ్చి గంజాయిని తెల్లని బట్ట సంచిలో పెట్టి దానిని పొట్ట లాగా ఉండుటకు పొట్ట చుట్టు గట్టిగా కట్టుకొని ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై ప్రయాణించుచుండగా అట్టి ముగ్గురు వ్యక్తులు రెండు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా అనుమానించి పట్టుకొని పంచుల సమక్షంలో పరిశీలించి చూడగా మొత్తం 13 కిలోల పచ్చి గంజాయిని మూడు బట్ట సంచలలో ఐదు, ఐదు కిలోల చొప్పున ఒకటి మూడు కిలోలు ఒక బట్ట సంచిలో తీసుకొని పై విధముగా వెళ్తుండగా అనుమానించి పోలీసు వారు తాసిల్దారు గారి సమక్షంలో పట్టుకొని పంచుల ముందు 13 కిలోల పచ్చి గంజాయిని మరియు రెండు మోటార్ సైకిల్లు బి.నం. నెంబర్ ఎంహెచ్ -27-డికే - 1527, ఎంహెచ్ -27-డికే 8038 మరియు రెండు సెల్ ఫోన్లు రియల్ మీ, ఎంఐ గలవి వారి వద్ద నుండి స్వాధీన పరుచుకొని నిందితులను రిమాండ్ కు తరలించనైనది. గంజాయిని పట్టుకోవడంలో కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ గారు అభినందించారు. గంజాయి రవాణా, అమ్మడం, సేవించడం నేరము నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారు చట్టాలు బలంగా ఉన్నాయని తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలి ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలి తర్వాత బాధపడి లాభం లేదని జిల్లా లో గంజాయి ,డ్రగ్ నేరస్థుల రికార్డులను మెయింటేన్ చేయడం జరుగుతుంది పదే పదే నేరాలకు పాల్పడుతున్న వారిపై పి.డి. యాక్ట్ లు పెట్టేలా చర్యలు తీసుకుంటునము. గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జగిత్యాల తెలిపారు.

# కెసిఆర్ రెండు చోట్ల పోటీ చేయడం ఓటమి భయంతోనే

## జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండి తాజుద్దీన్

**కరీంనగర్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గజ్వేల్ కామారెడ్డిలో పోటీ చేస్తానని ప్రకటించడం ఆయనలోని ఓటమి భయంతోనేనాని, సర్వేలో స్థానిక శాసనసభ్యులు గంప గోవర్ధన్ ఓడిపోతాడని తెలియడంతో కెసిఆర్ కామారెడ్డిలో పోటీ చేస్తా అంటున్నాడని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండి తాజుద్దీన్ విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు షబ్బీర్ అలీ ముస్లింల కోసం ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పోరాడితే నాలుగు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ తెచ్చిన రిజర్వేషన్లతో బిఆర్ఎస్ కు చెందిన నాయకుల పిల్లలు కూడా డాక్టర్లు ఇంజనీర్లు కావడం జరిగిందని తాజొద్దీన్ ఒకప్రకటనలో విమర్శించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడితే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా కూడా, ఇప్పటికీ అతిగతి లేదని, 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి కెసిఆర్ ముస్లింలను మోసం చేశాడని, కాంగ్రెస్కు చెందిన షబ్బీర్ అలీపై పోటీకి దిగడం చాలా దారుణం అని అన్నారు. ముస్లింల అభివృద్ధికి పాటుపడ్డ షబ్బీర్ అలీ పై పోటీ చేయడం దారుణమనీ, దీన్ని యావత్ తెలంగాణ ముస్లిములు క్షమించరని, వక్ఫ్ బోర్డు కు జ్యుడీషియల్ పవర్ ఏర్పాటు చేయలేదు, కామారెడ్డి యొక్క ఎఫెక్ట్




119 నియోజకవర్గాల పై పడి ముస్లింలు అందరూ బిఆర్ఎస్ అభ్యర్థులకు పార్టీలకు అతీతంగా పనిచేసే ఓడించడం ఖాయం. దమ్ముంటే నీ పార్టీ నుండి పొగ పెట్టి వెళ్లగొట్టిన ఈటల రాజేందర్ పై పోటీ చేసి గెలవాలని, 119 సీట్లలో ముస్లింలకు ఇచ్చింది కేవలం మూడు సీట్లు మాత్రమే, అది కూడా ఒకటి బోధన్ మిగతా రెండు పాత బస్తీలో ఓడిపోయే సీట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారాణి విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు నిహాల్ అహ్మద్ సయ్యద్ అఖిల్ లైక్ షహేన్షా కలిముద్దీన్ ఫిరోజ్ కరీముద్దీన్ ఫిరోజ్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రతాచరణలు

# ఘనంగా శ్రావణ శుక్రవార వేడుకలు



**ధర్మపురి ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

సనాతన సాంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల నేపథ్యంలో, వరలక్ష్మీ సహిత శుక్రవారం సందర్భంగా అత్యధిక సంఖ్యాకులైన భక్తులు, యాత్రికులు గోదావరి స్నానాలకై తరలి వచ్చారు. ఇటీవలి కాలంలో భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో, శ్రావణ మాసపు శుక్రవారం పర్వదినం నాడు ఉదయాత్పూర్వం నుండే పిల్లాపాపలతో, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, మహా సంకల్పాది పూజ నుంచి, గోదావరి మాతను అర్చించారు. జీవనదియైన గోదావరి తమను ఎల్ల వేళలా కరుణించి, కాపాడాలని భక్తి ప్రపత్తులతో అర్థించారు. పర్వకాలంలో మహిళలు పెద్ద సంఖ్యలో ముత్తయిదువులకు వాయినాలను సమర్పించు కున్నారు. మహా సంకల్పం, దాన ధర్మాది సత్కర్మలను ఆచరించారు. అధిక భక్తులు సనాతన ఆచారంలో భాగంగా గోదావరి తీరంలో కోడి, మేకల లాంటి జంతుబలులతో, మొక్కులు తీర్చుకున్నారు. నది వద్ద వంటలు చేసుకుని మాతకు నైవేద్యాలు సమర్పించి భుజించారు. గోదావరి పౌరోహితుల ఆధ్వర్యం లో తమ గోత్రనామాదులతో ప్రత్యేక పూజలు, మహా సంకల్పాదులను వేదోక్త సాంప్రదాయాచరణ ప్రకారం ఆచరించారు. అనంతరం దైవ దర్శనాల కొరకు ప్రధానాలయాలకు వెళ్ళి భౌతిక దూరం పాటిస్తూ, దైవ దర్శనాలు చేసుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని ప్రధానాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు గావించారు. శ్రీ వేంకటేశ్వర ఆలయంలో లక్ష్మీహెరీమాలను, లక్ష్మీ సూక్త హవనాలను, శ్రీ వేంకటేశ్వర, యోగానంద,ఉగ్ర నరసింహ ఆలయాలలో మహా క్షీరాభిషేకాలు నిర్వహించారు. దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ ఆద్వర్యంలో, వేదపండితులు, వివిధ ఆలయాల అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు. వైభవంగా వరలక్ష్మీ దేవి పూజలు: గోదావరి నది తీరాన వెలసిన ఆదిశక్తి, జగన్మాత, త్రిగుణాత్మక స్వరూపిణియైన శ్రీమహాలక్ష్మీ దేవి ఆలయంలో వరలక్ష్మీ శుక్రవారం సందర్భంగా ఉత్సవ వేడుకలు వైభవోపేతంగా, కన్నుల పండువగా జరిగాయి. వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. సంతోషిమాత వ్రతాలు: శ్రీ సంతోషి మాత ఆలయంలో సంతోషిమాత వ్రత ప్రారంభ, ఉద్వాసన కార్యక్ర మాలలో పాల్గొన్నారు. క్షేత్రంలోని శ్రీ యోగానంద ఉగ్ర నారసింహ, శ్రీ వేంకటేశ్వర, ఆంజనేయ, శ్రీరామలింగేశ్వర, అక్కపెల్లి రాజేశ్వర ఆలయాలలో, వాడవాడలలోగల శివ పంచాయతనాల యందు సంప్రదాయం వేదోక్త రీతిలో కన్నుల పండువగా, భక్తి ప్రపత్తులతో ప్రత్యేక పూజలు అర్చనలు గావించారు.

## దామోదర్ రాజనర్సింహ ను కలిసిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ నాయకులు



**హైదారాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత సభ్యులుగా ఇటీవల ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజీ జెడ్పీ చైర్మన్). ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి, అంబరి పేట మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ చేయాలని జగిత్యాలలో ఏఎన్ఎంల వినూత్న నిరసన

### - దీక్షా శిబిరంలోనే ఏఎన్ఎంల వరలక్ష్మి పూజలు

### - కేసీఆర్ మనసు మారాలని సర్వమత ప్రార్థనలు



**జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)**

గత 16 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తూ , ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న మహిళ ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మనసు మారేలా చూడాలని జగిత్యాలో ఏఎన్ఎం లు సర్వ మత ప్రార్ధనలు చేశారు. శుక్రవారం సర్వీసును క్రమబద్ధీకరించాలానే డిమాండుతో 10 రోజు శుక్రవారం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో అన్ని మతాలు సమానమనే భావనతో పవిత్ర గ్రంధాలైన భగవద్గీత , ఖురాన్, బైబిల్ లను పటిస్తు ప్రత్యేక ప్రార్ధనలు చేసి వెంటనే ప్రభుత్వం మాకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని ఏఎన్ఎం లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. శ్రావణమాసంలో లక్ష్మీ దేవికి పవిత్రమైన వరలక్ష్మివ్రతాలను జరిపి దీక్ష చేస్తున్న చోటనే ఒకరికి ఒకరు పసుపు, కుంకుమ, గాజులు, పండ్లు వాయినాలు ఇచ్చుకుని లక్ష్మీదేవిని పూజించారు. అమ్మ మా నిరసనలకు పులిస్టాఫ్ పెట్టి ఉద్యోగాలను పర్మనెంట్ చేస్తే తిరిగి విధుల్లో చేరి ప్రజలకు వైద్య సేవలు చేస్తామని అందుకు మమ్మల్ని దీవించాలని వేడుకున్నారు. ప్రతి సంవత్సరం వరలక్ష్మి వ్రతాన్ని ఇంట్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగను ప్రభుత్వ చిన్నచూపు వల్ల లక్ష్మీదేవిని బయట పూజించి మొక్కుకునే పరిస్థితి రావడం బాధాకరమని అమ్మ మమ్మల్ని చల్లంగా చూసి కోర్కె నెరవేరే విధంగా కేసీఆర్ మనసు మార్చి మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్ఎంలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నీరజ, మేరీ పద్మ,రాజమని, ఎలిజబెత్, శిరీష, ప్రశాంతి, శైలజ, శిరీష, శారద, జమున, స్వరూప, చిలుకమ్మ, సుజాత, విజయలక్ష్మి, సరోజ, సుగుణ, ఊర్మిల, సమత, రాధ, ప్రశాంతి, సునీత, రమాదేవి, శైలజ, లక్ష్మీకాంత, రజిత, సౌజన్య, పుష్ప, స్వరూప, సుమలత, జ్యోతి, అహల్య, శాలిమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యాలపై శీతకన్ను



కరీంనగర్ :జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం నిత్యం అనేక మంది వస్తుంటారు. వీరి ద్వారా ఆర్టీఏకు లక్షలాది రూపాయల ఆదాయం వస్తుంది. అలాంటి చోట సరైన సౌకర్యాలు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడకు వచ్చే వాహనదారులు సమస్యలతో సతమతమవుతున్నారు. గదులు లేక చెట్ల కింద ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నారు. ఆ ప్రాంతంలో తాగునీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని వాహనదారులు అంటున్నారు. దాహం వేస్తే కార్యాలయంలోకిగానీ రోడ్డుమీదకు గానీ వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉండే ఎంవీఐ, ఏఎంవీఐ, ఇతర సిబ్బంది కూడా చెట్ల కింది నుంచే విధులు నిర్వహిస్తున్నారు. ఆర్టీఏ ఆవరణలో ఏర్పాటు చేసిన శీతల జలయంత్రం కూడా నిరుపయోగం ఉంటుంది. కార్యాలయం ఆవరణలో మూత్రశాలలు లేక అక్కడికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల పరిస్థితి చెప్పనవసరంలేదు. చోదక పరీక్ష కోసం సిద్ధం చేసిన ట్రాక్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి ట్రాక్ పైనే తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో పరీక్షించడం ఎలా సాధ్యమవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. శాశ్వతంగా ఏర్పాటు చేసే ట్రాకు సంబంధించి కొంతవరకు నిధులు అవసరమవుతాయి. దీన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. కార్యాలయ ఆవరణలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశాం. శౌచాలయాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

# విద్యార్థుల భవిష్యత్తుతో సీఎం కేసిఆర్ చెలగాటం

- రాష్ట్రంలో నలుగురే రెగ్యులర్ డీఈఓలు
- డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులన్నీ ఖాళీలు
- ఉపాధ్యాయుల ఖాళీల భర్తీపై సీఎంకు చిత్తశుద్ధి కరువు
- 22 వేల ఉపాధ్యాయ ఖాళీలన్నీ తక్షణమే భర్తీ చేయాలి
- విద్యా బోధనకు ఆటంకం కలుగకుండా విద్యా వాలంటీర్లను నియమించాలి
- సీఎం కేసిఆర్ కు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బహిరంగ లేఖ



జగిత్యాల ఆగస్టు 25 (ప్రజామంటలు)

రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుతో సీఎం కేసిఆర్ చెలగాటం ఆడుతున్నారు... రాష్ట్రంలో 33 జిల్లాల్లో కేవలం నలుగురే రెగ్యులర్ డీఈఓలు... డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులన్నీ ఖాళీలు ఉన్నాయని, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీపై సీఎంకు చిత్తశుద్ధి కరువు, ప్రాథమిక విద్య నిర్వీర్యం చేశారని, 22,000 ఉపాధ్యాయ ఖాళీలన్నీ తక్షణమే భర్తీ చేయాలని, విద్యా బోధనకు ఆటంకం కలుగకుండా విద్యా వాలంటీర్లను నియమించాలని సీఎం కేసిఆర్ కు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ పోస్టులు అన్ని భర్తీ చేయాలని సీఎం కేసిఆర్ కు రాసిన బహిరంగ లేఖ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం నిరుద్యోగులు, విద్యార్థులు.రాష్ట్ర ఏర్పాటుతో సమాన విద్యా అవకాశాలు లభిస్తాయని.. నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని భావిస్తే నిరాశే ఎదురైందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లుగా ఏ మేరకు ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాయో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంగ్ల మాధ్యమంలో అందరికీ సమాన విద్య లభిస్తుంది అనేది ప్రకటనలకే పరిమితం అయిందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కరువై, కనీసం ఊడ్చేవాళ్లు కూడా లేరన్నారు. పాఠశాలల్లో స్కావెంజెర్లను తొలగించడంతో విద్యార్థులే మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యార్థుల చేరిక తగ్గుతోందని, గతేడాది విద్యార్థుల సంఖ్య 23 లక్షల నుండి ఈ ఏడాది 21 లక్షలకు తగ్గిపోయిందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లేందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని అన్నరు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ డీఈఓలు పని చేస్తుండడం విద్యా వ్యవస్థ పై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని డిప్యూటీ డీఈఓ పోస్టులు, ఏంఈఓ పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎంఈఓలు గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకుండా ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారన్నారు. ఉన్నత స్థాయి విద్యా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అప్పగించారన్నారు. ప్రైవేట్ విశ్వ విద్యాలయాల్లో కేవలం 25 శాతం కేటాయించి, 75 శాతం సామాజిక రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో స్థానికత ఆధారంగా కొనసాగిన తెలంగాణ ఉద్యమ లక్ష్యం నీరుగారుతోందన్నారు. రాష్ట్రంలో టెట్ అర్హత సాధించిన నిరుద్యోగులు సుమారు 4 లక్షల మంది ఉన్నారన్నారు. రాష్ట్రంలో 22,000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం లో చిత్తశుద్ధి ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలను 1983 లో ఆరంభించామని గుర్తు చేశారన్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ స్కూల్, కస్తూరిభా పాఠశాల ఏర్పాటు చేసినం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన యథావిధిగా కొనసాగాలంటే విద్యా వాలంటీర్ ను కొనసాగించాలన్నారు. విద్యా వాలంటీర్ వ్యవస్థను తక్షణమే పునర్ నియామకం చేయాలన్నారు.. కేవలం విద్యా వాలంటీర్లకు చెల్లించే వేతనం మిగిలించుకునేందుకు నిరుపేద విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడుతు..ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ నైతిక బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్ని భర్తీ చేసే ప్రక్రియ ప్రారంభించాలి.. అంతవరకు విద్యా వాలంటీర్ లను నియమించి, విద్యా బోధన కొనసాగించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేందర్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సిరాజొద్దీన్ మన్సూర్, పిసిసి ఎన్ఆర్ఐసెల్ కన్వీనర్ చాంద్ పాషా, సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ్ర రాంచంద్రారెడ్డి, చందా కిషన్, మామిడిపల్లి మహిపాల్, మనోహర్ పాల్గొన్నారు.

# కొబ్బరి మార్కెట్ డీలా..!



అంబాజీపేట: కొబ్బరిసాగు కర్షకులకు కన్నీరు తెప్పిస్తోంది. మార్కెట్‌లో ధరలు పడిపోయాయి. సాధారణంగా పండగలు, పర్వదినాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు కొబ్బరి మార్కెట్‌కు గట్టి బంధం ఉంటుంది. పండగల వేళ కొబ్బరి కాయల ధరలు బాగా పెరుగుతాయి. అందుకే ఈ ప్రాంత రైతులు పండగలు వచ్చేసరికి కొబ్బరి కాయలను నిల్వ చేసుకుంటారు. ఈసారి కొబ్బరి మార్కెట్‌లో ప్రతికూల పరిస్థితులు రావడంతో ధరలు పెరగడం అటుంచి మరింత దిగజారాయి. పొరుగు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక ప్రభావం జిల్లా కొబ్బరి మార్కెట్‌పై పడింది. ఆయా రాష్ట్రాల కొబ్బరి కాయలను కొనుగోలు చేసేందుకు ఇతర రాష్ట్రాల వర్తకులు ఇష్టపడటంతో వాటికి ప్రస్తుతం డిమాండు ఏర్పడింది. దీంతో జిల్లాలోని కాయలకు ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేసేందుకు ఇతర రాష్ట్రాల వ్యాపారులు ముందుకు రావడం లేదు.కలిసిరాని పండగలు: ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు వచ్చిన ఏ పండగకు కూడా మార్కెట్‌లో ఆశించిన ధర రాలేదు. ప్రధానంగా సంక్రాంతి తరవాత వచ్చే మహాశివరాత్రికి కొబ్బరి మార్కెట్‌లో ధరలు ఆశాజనకంగా ఉంటాయి. అయినప్పటికీ ఈ శివరాత్రికి ధరలు పెరగలేదు. దేశవ్యాప్తంగా జరిగే శ్రీరామనవమికి కొబ్బరి కాయల ధరలు హెచ్చుఅవుతాయని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. ఇప్పటికే పండగ ఖరీదులు అయిపోయినట్లు రైతులు, వర్తకులు చెబుతున్నారు. అయినప్పటికీ కొబ్బరి మార్కెట్‌లో ధరలు ఏ మాత్రం పెరగలేదు. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లకు ఎక్కువ ఎగుమతులు జరిగేవి. ప్రస్తుతం ఆయా రాష్ట్రాలకు నామమాత్రంగానే ఎగుమతులు జరుగుతున్నాయి. గత నెలలో వెయ్యి కొబ్బరికాయలు (పచ్చికాయలు) రూ.8,500–రూ.9,000 ధర .ఆదే ఇప్పుడు రూ.7,500– రూ.8,000లు ఉంది. అలాగే కొత్త కొబ్బరి రూ.9,000 నుంచి రూ.8, 000లకు దిగజారింది. కురిడీ కొబ్బరికాయలు పాతవి గండేరా రకం వెయ్యింటికీ రూ.13,000 నుంచి రూ.12,000లకు పడిపోయాయి.

# ఇబ్బందుల్లో బాధిత కుటుంబాలు



పాలకొల్లు,: గత ప్రభుత్వ హయాంలో ఎవరైనా చనిపోతే అదే రోజు మట్టి ఖర్చుల పేరిట రూ.5 వేలు అందించేవారు.తర్వాత రెండు వారాల్లోపు మిగిలిన మొత్తం చెక్కు రూపంలో అందించేవారు. ప్రస్తుతం అవేమీ లేకపోగా ఖాతాలో సొమ్ములు జమచేయడంలో తీవ్ర జాప్యం నెలకొంటోంది. చనిపోయిన వారందరికీ వారి అర్హతను బట్టి మూడు నాలుగు నెలలకోసారి బడ్జెట్ విడుదల చేసి జమ చేస్తుండటం పేదలకు ఇబ్బందిగా మారింది. ప్రమాదాల బారినపడి మృతి చెందిన వారి విషయంలో మరీ ఆలస్యమవుతోందని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. జిల్లా వ్యాప్తంగా గత జూన్ నుంచి ప్రస్తుతం వరకు మొత్తం 885 బాధిత కుటుంబాలకు బీమా చెల్లించాల్సి ఉండగా.. నేటి వరకు కేవలం 312 కుటుంబాలకే సొమ్ము అందిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. యలమంచిలికి చెందిన 40 ఏళ్ల మహిళ జనవరిలో అనారోగ్యంతో మృతి చెందారు. మధ్యతరగతికి చెందిన ఈమె కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.లక్ష బీమా అందాల్సి ఉంది. రెండు నెలలు గడిచినా నేటికీ పైసా జమ కాలేదు. అధికారులను అడిగితే మూడు నెలలు పడుతుందని చెబుతున్నారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. పెనుగొండ మండలం సిద్ధాంతానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి విషయంలోనూ ఇలాగే జరిగింది. ఈ చిత్రంలో కనిపిస్తున్న పూరిల్లు పెనుగొండ మండలం ములపర్రు శివారు సీతారాముని చెరువుకు చెందిన కాకర శ్రీను కుటుంబానికి చెందింది. శ్రీను (45) అనారోగ్యంతో 2022 డిసెంబరు 7న మృతి చెందారు.

# సాంకేతిక పద్ధతిలో చెత్త సమస్యకు పరిష్కారం

కొవ్వూరు:సాంకేతిక పద్ధతిలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన చెత్త సమస్యను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. కొవ్వూరు పట్టణ పరిధి కాటన్ విగ్రహం సమీపంలో లెగసీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఆమె పరిశీలించారు. చెత్తను శుద్ధి చేసే పనులను పర్యవేక్షించి గుత్తేదారులు, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏళ్ల నుంచి పేరుకుపోయిన చెత్తను శుద్ధి సిమెంటు కర్మాగారాలకు తరలిస్తారన్నారు. తరుణ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చేసుకున్న ఒప్పందం మేరకు చెత్తను వేరు చేసే ప్రక్రియ సాగుతోందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించేలా శ్రద్ధ చూపాలని కమిషనర్ బి. శ్రీకాంత్‌కు సూచించారు. చెత్త పూర్తిగా తొలగించిన తర్వాత ఈ ప్రదేశంలో మోడల్ పోలీస్‌స్టేషన్, సబ్ పోలీస్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టాలన్నా రు. ఆర్డీవో ఎస్.మల్లిబాబు, ఏఈలు కిషోర్, సుమంత్, సిబ్బంది పాల్గొన్నారు. వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇసుక రీచ్‌లకు అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ మాధవీలత సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సమావేశం నాటికి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇసుక రీచ్‌లకు అనుమతులు జారీ చేయాలన్నారు. కొవ్వూరు డివిజన్‌లో రెండు రీచ్‌లకు అనుమతి వచ్చిందన్నారు. జిల్లాలో గుర్తించిన ప్రస్తుతం జిల్లాలోని ఏడు రీచ్‌లలో 82,548 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. గత సమావేశంలో నిర్ణయం మేరకు పందలపర్రు, జీడిగుంట, కుమా రదేవం ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇచ్చామన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఒండ్రుమట్టి తరలింపు



మహబూబ్‌నగర్ : పెద్ద చెరువు ఒండ్రుమట్టితో దందా జోరుగా సాగుతోంది. రైతులకు ఉచితంగా మట్టి ఇస్తున్నామని చెబుతూ ఇటుక బట్టీలకు, కర్వేన ప్రాజెక్టుకు తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా టిప్పర్లు, ఎక్స్‌వేటర్లు పెట్టి యథేచ్ఛగా ఒండ్రును తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి రోజు మొత్తం 40 టిప్పర్లలో 9,600 క్యూబిక్ మీటర్ల నల్లమట్టి తరలుతోంది. బయట మార్కెట్‌లో క్యూబిక్ మీటర్ మట్టి ధర రూ.వెయ్యి పలుకుతోంది. ఈ లెక్కన నిత్యం రూ.లక్షల్లో గుత్తేదారులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం రైతులకు ఉచితంగా ఒండ్రుమట్టి ఇస్తున్నట్లు చెబుతున్నా ఎక్కడా కూడా అందుతున్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారుల కళ్లెదుటే ఈ దందా సాగుతున్నా.. ఒక్కరు కూడా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా వీటిని పర్యవేక్షించాల్సిన జలవనరులశాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తుం డడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సీనరేజీ ఛార్జీలు ఎక్కడ.. : సాధారణంగా చెరువుల నుంచి ఒండ్రుమట్టిని వ్యాపారులకు తరలించాలంటే జలవనరుల శాఖ అనుమతి తప్పని సరిగా ఉండాలి. ప్రైవేటు వ్యాపారులకు ఈ మట్టిని తరలిస్తే సీనరేజీ ఛార్జీలు వసూలు చేయాలి. ఈ చెరువు నుంచి ఎక్కడికి నల్లమట్టిని తరలించాలి? ఏ వాహనంలో తరలిస్తున్నారు? దూరం ఎంత ఉంటుంది? చెరువులో ఎంత లోతు మేర ఒండ్రును తవ్వాలి? ఎన్ని క్యూబిక్ మీటర్ల లోతు వరకు తీయాలి? ఇవన్నీ మట్టిని అనుమతిచ్చే పత్రాల్లో ఉండాలి. ఇవేమీ లేకుండానే ప్రాజెక్టులు, ఇటుక బట్టీలకు నల్లమట్టి తరలుతోంది. చెరువును ఇష్టారాజ్యంగా తవ్వి మట్టిని తరలిస్తే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోతాయి. ప్రస్తుతం పెద్ద చెరువు అభివృద్ధి పనులు సాగుతున్నాయి. అభివృద్ధి పేరుతో ఇష్టారాజ్యంగా తవ్వుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ చెరువును కుదించి కట్ట నిర్మాణం చేపడుతున్నారు. ఇక్కడ జరిగే అభివృద్ధి పనులకు ఈ ఒండ్రు ను ఉపయోగించుకోవచ్చు. కానీ కొందరు నేతల జోక్యం ఉంటుండటంతో వ్యాపారులకు ఈ మట్టిని విక్రయిస్తున్నా.. అధికారులు సైతం మౌనంగానే ఉంటున్నారు. చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి తీసిన ఒండ్రును రైతులకు ఉచితంగా ఇస్తున్నాం. ఇటుక బట్టీలకు పోతున్న విషయం తెలియదు. తీసిన ఒండ్రుమట్టిని పట్టణ శివారులోని డంపింగ్‌యార్డుకు తరలించి అక్కడ ఉంచాలని చెప్పాం. దీనిపై పూర్తి స్థాయిలో వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకుంటాం. పెద్ద చెరువు నుంచి తీసిన ఒండ్రు మట్టిని పిల్లలమర్రి సమీపంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. చెరువు నుంచి మహబూబ్‌నగర్ ప్రధాన రహదారి మీదుగా మెట్టుగడ్డ నుంచి పిల్లలమర్రికి టిప్పర్లు వెళ్తుండడంతో స్థానికులు ఆందోళన చేస్తున్నారు. రెండు రోజులుగా పిల్లలమర్రి రోడ్డులో ఉంటే స్థానికులు టిప్పర్లను ఆపి తమ నిరసన వ్యక్తం చేశారు. టిప్పర్లలో ఒండ్రు మట్టిని తరలిస్తుంటే దుమ్ము మొత్తం వ్యాపిస్తోంది. రోడ్లపైన టిప్పర్ల వెనుక వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 24 గంటలు టిప్పర్లు తిరుగుతుండటంతో రోడ్డు కూడా ధ్వంసమయ్యే పరిస్థితి వచ్చింది. కర్వెన ప్రాజెక్టుకు కూడా ఐదారు వాహనాల్లో మట్టి తరలుతోంది.

# పోషకాల బియ్యం.. పింపిణీకి సిద్ధం



భైంసా:పేద ప్రజలలు వివిధ పోషకాల లోపంతో బాధపడుతున్నారు. ప్రధానంగా ఇనుము, ఫోలిక్ ఆమ్లం, బీ–12విటమిన్ లోపంతో ఆనారోగ్యం పాలవుతున్నారు. ఈ పోషకాల లోపాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం వివిధ చర్యలు చేపడుతుంది. ప్రతి నెలా చౌక దుకాణాల ద్వారా వారికి అందజేస్తున్న చౌక బియ్యానికి పోషకాలను ఫోర్టిఫైడ్ రైస్ కర్నెల్స్(ఎఫ్ఆర్కే) రూపంలో కలిపి ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా అందించేందుకు నిర్ణయించింది. దశల వారీగా ఇదివరకే పలు జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. అందులో భాగంగా నిర్మల్ జిల్లాలో నుంచి దీన్ని అమలు చేయనున్నారు. ఇందుకోసం జిల్లాలోని ఎమ్మెల్ఎస్ (మండల్ లెవల్ స్టాక్) కేంద్రాలకు పోషకాలు కలిపిన బియ్యం చేరవేయగా నిర్వహణాధికారులు ఆయా చౌకధరల దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఎప్పటిలాగే రూపాయికి కిలో బియ్యం చొప్పున ఒక్కొక్కరికి ఆరు కిలోలు అందజేయనున్నారు. బలవర్ధక ముడి పదార్థం. ఇనుము, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బీ–12 వంటి పోషకాలతో బియ్యం ఆకృతిలో ఉండే (కర్నెల్స్)గింజలను తయారు చేస్తారు. వాటిని బియ్యం మిల్లులకు అందజేసి బియ్యంలో 1 శాతం కలిపేలా చూస్తారు. మిల్లు యాజమాన్యాలు మరాడించిన బియ్యంలో 50కిలోల బస్తాకు అరకిలో చొప్పున పోషకాల కర్నెల్స్ కలిపి ప్రభుత్వ గోదాంలకు చేరవేస్తారు. అక్కడి నుంచి ఎమ్మెల్ఎస్ కేంద్రాలకు, తదనంతరం చౌక దుకాణాల ద్వారా పేదలకు అందజేస్తారు. వినియోగదారులు వండే ముందు బియ్యం కడిగినపుడు ఇవి నీటిలో తేలియాడుతుంటాయి. కొన్నిచోట్ల ఇదివరకే ప్లాస్టిక్ బియ్యంఅనే అపోహపడిన సందర్భాలు ఉన్నాయి. వాటిని నేలపాలు కాకుండా ఒడిసిపట్టుకోవాలి. సూక్ష్మ పోషకాల లోపాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం నిర్ణీత మోతాదులో ఫోర్టిఫైడ్ కర్నెల్స్‌ను బియ్యంలో కలిపి ప్రజలకు అందజేస్తుంది.ఆహారం, ఆరోగ్యానికి ఎంతో మంచిది. వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సరఫరా చేస్తున్నాం. బియ్యం కడిగినపుడు ఇవి తేలుతుం టాయి. ప్లాస్టిక్ బియ్యమని అపోహతో వాటిని వృథాగా పోనీయకుండా అందులోనే ఉంచి వండుకోవాలి. రక్తహీనత, బలహీనత తగ్గుతాయి.

# నిబంధనలకు నీళ్లు.. అక్రమ నిర్మాణాలు



నిర్మల్ :జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతోంది. పల్లె ప్రజలు పట్నం'దారి' పట్టడంతో ఇళ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. భవన నిర్మాణ అనుమతి విషయంలో ప్ర భుత్వం టీఎస్–బీపాస్ అమలులోకి తీసుకొచ్చినా.. అందుకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన వాటిపై దృష్టి సారిస్తున్న 'పుర' అధికారులు మిగతా వాటిని పట్టించుకోవడం లేదు. ఇళ్ల అనుమతుల పరిశీలనకు వెళ్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉండటంతో ఈ అనుమతి లేని నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇంటి నిర్మాణ అనుమతుల నిబంధనలు కఠినతరం చేయ డంతో కొంతమంది అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది. నిర్మాణ అనుమతులు ఆన్‌లైన్ చేయడంతో చాలా మంది దరఖాస్తులు చేసుకునేందుకు ముందుకురావడం లేదు. ఆదర్శనగర్, సోఫినగర్, రాంనగర్, అస్రానగర్, గాయత్రినగర్, ప్రియదర్శిని నగర్,శాస్త్రినగర్, విద్యానగర్, శాంతినగర్, తదితర ప్రాంతాల్లో నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తున్నారు. పట్టణ ప్రణాళికకు విరుద్ధంగా నిర్మిస్తున్నా అధికారులు చూస్తూ ఉండిపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం వందగజాల స్థలంలో నిర్మిస్తే పదిశాతం స్థలం మున్సి పాల్టీకి కేటాయించాలి. భవనాలకు సెట్‌బ్యాక్ ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. పట్టణాల్లో దుకాణ సముదాయాలన్నీ సెట్‌బ్యాక్ (ముందు కొంతస్థలం) లేకుండానే నిర్మిస్తున్నారు. భవనానికీ భవనానికి మధ్య మీటరు నుంచి మీటరున్నర వరకు ఖాళీస్థలం వదలాల్సి ఉండగా ఎవరూ దీనిని పాటించడం లేదు. బహుళ అంతస్తుల విషయంలోనూ జిల్లా ఏర్పడకముందు కేవలం పదిలోపు ఉంటే ఇప్పుడు 50కి పైగా ఉన్నాయి. 'పుర' అధికారుల లెక్కల ప్రకారం 35 వాటికి అనుమతులు ఉండగా.. మిగతావి అనుమతులకు దరఖాస్తులు చేసుకున్నవే అయినా వాటి నిర్మాణాలు జరిగాయి. భవనం చుట్టూ అగ్నిమాపక వాహనం వెళ్లడానికి వీలుగా వీటిని నిర్మించాల్సి ఉన్నా.. ఇక్కడున్న వాటిల్లో ఖాళీ స్థలం వదలకపోవడంతో అగ్నిమాపక వాహనం వెళ్లదు. చాలా ప్రాంతాల్లో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్లకు వెళ్లే రహదారులపై ఒక ట్రాక్టరు వస్తే మరొకటి వెళ్లలేని పరిస్థితి. కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు తప్పుడు ధ్రువపత్రాలతో అనుమతులు తెచ్చుకున్నా అడ్డుకోవాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, 'పుర' అధికారులు పట్టించుకోవడంలేదు. పట్టణ శివారు ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన ఓ నేత బహుళ అంతస్తుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా చేపడ్తున్న విషయం అధికారులకు తెలిసినా ఆ నిర్మాణం రాజకీయ నేతది కావడంతో మిన్నకుండిపోయారు. మంచిర్యాలరోడ్‌లో రెండు బహుళ అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినట్లు అధికారులు గుర్తించినా వాటిపైతీసుకోలే దు. నాలుగు అంతస్తుల వరకు అనుమతులు పొంది వేశారు. ప్రియ దర్శినినగర్, ఈద్గాం, ఆదర్శనగర్, దివ్యనగర్, శాంతిన గర్, విద్యా నగర్, మంజులాపూర్, విజయనగర్ కాలనీ, తదితర ప్రాంతా ల్లోనూ అనుమతులుతీరు ఉంటే నిర్మాణాలు మరో తీరు చేపట్టారు. రెండతస్తుల నిర్మాణాలకు అనుమతులు తీసుకుని నాలుగైదు నిర్మించారు.

# బకాయిదారులకు జప్తు నోటీసులు

సూర్యాపేట :ఆస్తి పన్ను వడ్డీ లేకుండా చెల్లించడానికి మూడురోజుల సమయమే ఉంది. 2022–23 ఆర్థిక సంవత్సరానికి వసూలు లక్ష్యాన్ని చేరుకొనేందుకు అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. రూ.లక్షకు పైగా ఆస్తి పన్ను బకాయి పడిన వారికి ఈ నెల 31లోగా చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు. లేకుంటే ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును రెండు భాగాలు విభజిస్తారు. మొదటి ఆరు నెలలకు సంబంధించి జులై నెలాఖరులోగా, రెండో ఆరు నెలలకు సం బంధించిన మొత్తాన్ని సెప్టెంబరు చివరలోగా చెల్లించాల్సి ఉంటుంది. నిర్ణీత వ్యవధిలో వాటిని చెల్లించకుంటే తొలి ఆర్థిక సంవత్సరానికి ఆగస్టు 1 నుంచి, రెండో అర్ధ సంవత్సరానికి అక్టోబరు 1 నుంచి 2 శాతం వడ్డీతో పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సూర్యాపేట పురపాలికలో రూ.16.5 కోట్లకు రూ.12.30 కోట్లు, తిరుమలగిరి పురపాలికలో 1.48 కోట్లకు రూ.80.20 లక్షలు వసూలు చేశారు. సూర్యాపేట పట్టణంలో మొండి బకాయిదారులపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. తొలుత నోటీసులు జారీ చేసి ఇచ్చిన సమయానికి పన్నులు చెల్లించని ఇళ్లు, దుకాణాలు, తాగునీటి నల్లాలను సీజ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటి వరకు 15 నోటీసులు జారీ చేశారు. దుకాణాలు, ఇళ్లు కలిపి ఆరు, నాలుగు నల్లాలను సీజ్ చేశారు. తిరుమలగిరి పురపాలికలో ఐదు జప్తు నోటీసులు జారీ చేసి గడువు ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆస్తి పన్నుల బకాయి పెరగడంతో పుర అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు.



## ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలి హుస్నాబాద్ సీఐ కిరణ్





హుస్నాబాద్ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

హుస్నాబాద్ - సిద్ధిపేట జాతీయ రహదారిపై సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోని బంజారుపల్లి స్టేజి వద్ద ఆటో ఆపిన హుస్నాబాద్ సీఐ కిరణ్. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ కు మరియు ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాల గురించి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరుగుతే కుటుంబాలు మొత్తం రోడ్డున పడతాయని సూచించారు. ఆటో కెపాసిటీ ప్రకారం ప్రయాణికులు ప్రయాణించాలని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించని వారిపై మరియు సామర్థ్యానికి మించి అటోలో ప్రయాణికులను ఎక్కించుకునే వారిపై కూడా చట్టపరమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

## బెహరాన్ లో మృతి, అంతిమయాత్రలో పాల్గొన్న కృష్ణా రావు



మెట్ పల్లి ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

మెట్ పల్లి పట్టణంలో గజ్జెటి రాజు భాయ్ అనారోగ్యంతో మరణించగా వారి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెట్ పల్లి మండలం వెంపెట్ గ్రామానికి చెందిన రామచంద్ర రెడ్డి బెహరాన్ లో మృతి చెందగా వారి మృతదేహాన్ని వారి స్వస్థలం వెంపెట్ తీసుకురాగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి, మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, కొత్తపల్లి రాజా రెడ్డి, యువజన కాంగ్రెస్ మెట్ పల్లి మండల అధ్యక్షుడు అల్లూరి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పార్లమెంట్ భవనానికి మహాత్మా గాంధీ పేరు పెట్టాలని వినతిపత్రం

### - జగిత్యాల జిల్లా వైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సురేష్



కోరుట్ల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

జిల్లా అధ్యక్షులు కొత్త సురేష్ పిలుపుమేరకు నూతన పార్లమెంట్ భవనానికి, వైశ్య బంధు, జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టాలని కోరుట్ల ఎమ్మార్వోకు పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది... ఈసందర్బంగా కొత్త సురేష్ మాట్లాడుతూ.... భారత జాతిపిత, మనం స్వేచ్ఛగా ఉన్నాం అంటే అది ఆ మహనీయుని త్యాగ ఫలితమే కారణమని కావున పార్లమెంట్ భవనానికి ఆ మహనీయుని పేరు పెట్టాలని కోరుట్ల ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు. కొత్త సురేష్, పట్టణ అధ్యక్షులు కొత్త సుధీర్, కోరుట్ల పట్టణ మాజీ అధ్యక్షులు మంచాల జగన్ నీలి మధు, అల్లాడి మహేష్, కోశాధికారులు.... కోటగిరి చంద్ర పాల్, ఉత్తూరు మారుతి, శ్రీపతి సోమశేఖర్, మాజీ దేవాలయ చైర్మన్ పొద్దుటూరు జలంధర్, మాజీ ప్రధాన కార్యదర్శి పడిగెల శ్రీనివాస్, చిదురాల వినోద్, మాజీ ఉపాధ్యక్షులు ముక్క రాజు, నీలి శ్రీనివాస్, నూనె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ చేస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్ రెండు పెప్పర్ స్ప్రేలు బాటిల్లు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం



జగిత్యాల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

గత కొంతకాలంగా ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి కళ్ళల్లో పెప్పర్ స్ప్రే కొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న దోపిడి ముఠాలోని ముగ్గురు దొంగలను మెట్పల్లి బస్టాండ్ ప్రాంతంలో మెట్పల్లి సీఐ వారి సిబ్బంది పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించగా వారు చేసిన నేరాలను వెలికి తీశారు. కాగా శుక్రవారం జిల్లా ఎస్పీ సమక్షంలో నిందితులను మీడియా ముందు హాజరు పరిచి వివరాలను మీడియాకు ఎస్పీ భాస్కర్ తెలియపరిచారు. ఏ1) ప్రకాష్ తండ్రి రాముతల్, వయస్సు: 26 సంవత్సరాలు,కులం:రాజ్పుత్, ఘర్వార్ గ్రామం, బంగారుమాలు తాసిల్, ఉన్నావు జిల్లా, ఏ2) దరోగ తండ్రి మోజీలాల్, వయస్సు 30 సం., కులం: రాజ్ పుత్, మల్లాపూర్వ గ్రామం, బిలిగ్రామ్ తాసిల్, హర్దోయ్ జిల్లా, ఏ3. అభిషేక్ రాజ్ పుత్ తండ్రి రమేష్ చంద్, వయస్సు: 26 సంవత్సరాలు, కులం: లోదే రాజ్పుత్, శివలామూరు గ్రామం, బిలిగ్రామ్ తాసిల్, హార్దోయ్ జిల్లా, ఏ4. మైనర్ బాలుడు పరారీలో ఉన్నాడు. గత కొంతకాలంగా ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి కళ్ళల్లో పెప్పర్ స్ప్రే కొట్టి వారి మెడలో నుంచి బంగారు చైన్లు, ఒంటిపై గల విలువైన వస్తువులను గాని దొంగిలించే దారిదోపిడి ముఠాలోని ముగ్గురు దొంగలు నిన్న సాయంత్రం మెట్ పల్లి బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా మెట్ పల్లి సి.ఐ, వారి సిబ్బంది వారిని పట్టుకుని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు గత సంవత్సరం క్రితం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి వచ్చి ఐస్ క్రీం లు అమ్ముతు జీవనోపాధి కొనసాగిస్తున్నారు, అలా వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోనందున దొంగతనాలు, దోపిడీ చేయాలని నిర్ణయించుకుని గత సంవత్సరం తేదీ: 30.10.2022 న ముగ్గురు మహిళలు మెట్ పల్లి పాత బస్టాండ్ నుండి కోరుట్ల వైపుకు వెళ్తుండగా ఇట్టి ముగ్గురు దారి దోపిడీ దారులు అదే ఆటోలో ఎక్కి మెట్పల్లి నుండి కోరుట్ల వైపుకు వెళ్తున్న దారి మధ్యలో మారుతి నగర్ వద్ద ఆటోను ఆపి ముగ్గురు మహిళలు, మరియు ఆటో డ్రైవర్ పై పెప్పర్ స్ప్రే చేసి ఒక మహిళ మెడలో నుండి మూడు తులాల బంగారు చైన్ దొంగిలించికు పోయారు. అదేవిధంగా తేదీ: 21.08.2023 న కూడా మేడిపల్లి గ్రామంలో ఇద్దరు భార్యాభర్తలు తమ ఆటోలో మేడిపల్లి అంగడిలో కూరగాయలు అమ్ముకొని తిరిగి కోరుట్లకు వెళుతున్న సమయంలో రాత్రి అందాజా ఎనిమిది గంటల సమయంలో పై ముగ్గురు వ్యక్తులతో పాటు మరొక మైనర్ బాలుడు, వయస్సు:14 సంవత్సరాలు మొత్తం నలుగురు కలిసి వారు ముందుగానే అనుకున్న పథకం ప్రకారం ఏ1. ప్రకాష్ , ఏ2. దరోగా, మైనర్ బాలుడు మేడిపల్లిలో అట్టి ఆటో ఎక్కి మేడిపల్లి శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఆటో ఆపి డ్రైవర్ తో అందులోని ప్రకాష్ అను వ్యక్తి ఆటో వెనుక సీట్లో కూర్చుంటానని చెప్పి ఆటో ఆగగానే పెప్పర్ స్ప్రే తీసి డ్రైవర్ కళ్ళలోకి కొట్టి అతడి జేబులో నుండి డబ్బులు తీసేందుకు ప్రయత్నం చేయగా ఆటో డ్రైవర్ మరియు అతని భార్య అరుపులు కేకలు వేయగా ఎవరికైన దొరికిపోతామేమో అనే భయంతో అప్పటికే అక్కడ కాపు కాస్తున్న అభిషేక రాజపుత్ తో కలిసి మొత్తం నలుగురు అక్కడి నుండి పారిపోయారు. ఇట్టి సంఘటనలో ఎలాంటి డబ్బులు గానీ వస్తువులు గాని పోలేదు, ఇదే క్రమంలో నిన్న సాయంత్రం కూడా మెట్ పల్లి ప్రాంతంలో ఏదైనా దోపిడీ చేద్దామని ప్రకాష్, దరొగ, అభిజిత్ రాజాపుత్ అను ముగ్గురు వ్యక్తులు రెండు పెప్పర్ స్ప్రే పట్టుకొని మెట్ పల్లి బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా మెట్ పల్లి సి.ఐ. వారి సిబ్బంది వాళ్ళను పట్టుకోవడం జరిగింది. వారి నుండి రెండు పెప్పర్ స్ప్రే , మూడు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని ముగ్గురిని అరెస్టు చేయడం జరిగింది. ముఠాలోని మైనర్ బాలుడు పరారీలో ఉన్నాడు. అతడిని కూడా త్వరలోనే పట్టుకుంటాం. ఇట్టి దారి దోపిడీ ముఠా సభ్యుల్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల సి.ఐ ఎం. ప్రవీణ్ కుమార్, మెటపల్లి సి.ఐ కె. లక్ష్మీనారాయణ, కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్, మేడిపల్లి ఎస్సై చిరంజీవి మరియు మేడిపల్లి పోలీస్ సిబ్బందిని అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## రెండు కోట్ల విలువ గల వృద్ధాప్య, బీడీ టేకేదారు లిప్రొసీడింగ్స్ అందజేత





కోరుట్ల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

కోరుట్ల పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల నియోజకవర్గంలో నూతనంగా మంజూరైన వృద్ధాప్య మరియు బీడీ పెన్షన్లు ఇబ్రహీంపట్నంలో 4,016 రూపాయల వృద్ధాప్య పింఛను కొత్తగా 772 మందికి, మరియు కోరుట్ల పట్టణంలో 673 మందికి కోరుట్ల మండలంలో 1052 మందికి, మల్లాపూర్ మండలంలో 956 మందికి మెట్పల్లి పట్టణంలో 795 మందికి మరియు మెట్పల్లి మండలంలో 680 మందికి, మొత్తం కోరుట్ల నియోజకవర్గంలో 4928 మందికి, 1 కోటి 98 లక్షల రూపాయలు మరియు బీడీ టేకేదార్ ఇబ్రహీంపట్నంలో 23 మందికి కోరుట్ల పట్టణంలో 34 మందికి కోరుట్ల మండలంలో 42 మందికి మల్లాపూర్ మండలంలో 27 మందికి మెట్పల్లి పట్టణంలో 29 మందికి మెట్పల్లి మండలంలో 10 మందికి మొత్తం 165 మందికి 3 లక్షల 32 వేల 640 రూపాయల పెన్షన్లు, మొత్తం రూ. 2 కోట్ల విలువ గల కొత్త పెన్షన్లు మంజూరవగా నేడు ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కెసిఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాల ఆదుకుంటుందని వృద్ధులకు మరియు బీడీ కార్మికులకు లబ్ధి చేకూరేలా, వారి సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటి వెంకట్ రావు మరియు కోరుట్ల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, ఎంపీపీలు తోట నారాయణ, కాటిపల్లి సరోజన, మారు సాయిరెడ్డి, కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ జడ్పిటిసిలు శ్రీనివాస్ రెడ్డి, కంఠం భారతి, మరియు, కమిషనర్లు, ఎంపీడీవోలు అధికారులు, కౌన్సిలర్లు సర్పంచులు ఎంపిటిసిలు కో ఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


## ముదిరాజ్ లంటే లెక్కే లేదా

### - దశాబ్దాల తరబడిగా అపరిష్కృతంగా సమస్యలు

### - ఘనంగా కొరివి కృష్ణస్వామి 130 వ జయంతి వేడుకలు

సికింద్రాబాద్ ఆగస్ట్ 25 ( ప్రజామంటలు)

రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది జనాభా కలిగిన ముదిరాజ్ కమ్యూనిటీకి తగిన న్యాయం జరగడం లేదని, ఇప్పటికైన ముదిరాజ్ సోదరులంతా ఒక తాటిపైకి వచ్చి, సమిష్టిగా పోరాటం చేయాలని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం అంబర్పేట లోని సత్యకమల ఫంక్షన్ హాల్ లో జరిగిన దివంగత సిటీ మాజీ మేయర్ కొరివి కృష్ణస్వామి 130 జయంతి వేడుకలను ముదిరాజ్ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు పుట్టి యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే కృష్ణయాదవ్, డాక్టర్ మధు లు హజరయ్యారు. ఈసందర్బంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ..రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన ముదిరాజ్ కమ్యూనిటీ కి ఒక్క ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించని బీఆర్ఎస్ కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కనీసం మిగితా రాజకీయ పార్టీలైన తమ జనాభా నిష్పత్తిని గమనించి, తగిన టిక్కెట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ముదిరాజ్ ల అనేక సమస్యలు దశాబ్దాల తరబడిగా పెండింగ్ లో ఉన్నాయని, ఇన్నాళ్ళు ఏ సర్కారు కూడ పట్టించుకోవడం లేదన్నారు. చట్టసభల్లో ముదిరాజ్



కమ్యూనిటీ నుంచి ప్రతినిధులు లేనట్లయితే ఇక పట్టించుకునే నాధుడే లేకుండా పోతారన్నారు. ఈ విషయాన్ని గమనించి, ముదిరాజ్ కులబంధువులు ప్రస్తుత తరుణంలో మేల్కొనాల్సిన అవసరం ఉందన్నారు. సిటీ మాజీ మేయర్, ముదిరాజ్ ల పితామహులు కొరివి కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన నగర ప్రజలతో పాటు ముదిరాజ్ కమ్యూనిటీకి ఎంతో మేలు చేశారన్నారు. కార్యక్రమంలో ఆలిండియా కోలీ ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది శ్రీనివాస రాజ్, నాయకులు మోర సుదర్శన్, కృష్ణస్వామి ముదిరాజ్ అవార్డు గ్రహీత సతీష్ పాల్గొన్నారు.

## ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహిత్య సంస్థ జూమ్ మీటింగ్ లో రేణుకుంట్ల మురళి




జనగామ ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహిత్య సంస్థ ఓపెన్ థీమ్ పై జూమ్ సమావేశం సంస్థ అధినేత కె. కుమార్ ప్రసన్న, సభ్యులు రూపాలి సర్కారి గౌర్, మేరియా ఎల్విరా ఫెర్నాండెజ్ కొరియా, అరిందామ్ రాయ్, సునిత, హుసేన్, సయ్యద్ పెరివాజ్ అహ్మద్, శ్వేత .ఏ, దివ్య ఓంకారి, శిల్ప ఏషా, నిర్మల మహేశ్, జయశ్రీ టావో,జెల్డా కాస్ట్రో, లక్మణ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ నలుమూలలనుండి ఇజ్రాయిల్, నెదర్లాండ్స్, కెనడా,యుకె, యుఎస్ఏ,బ్రెజిల్, నేపాల్,బంగ్లాదేశ్, జమైకా, ఫిలిఫ్ఫిన్స్, ఇండియా దేశాల నుండి ముప్పై ఐదు మంది ప్రముఖ కవులు, రచయితలు పాల్గొని ప్రవంచ శాంతి, చంద్రయాణ్ విజయవంతం,పర్యావరణ పరిరక్షణ,నైతిక విలువలు, ప్రకృతి అంశాలపై రాసినవి కవితలను ఆలపించారని తెలంగాణ నుంచి చురుకుగా పాల్గొంటున్న ది ఫర్టైల్ బ్రేన్స్ రాష్ట్ర కో-కన్వీనర్ రేణుకుంట్ల మురళి తెలిపారు. ఈ సమావేశంలో గోపాల్ పుర్ధాని, గంగలక్ష్మి పట్నాయక్, గార్గి మిశ్రా, డాక్టర్ షాహ, డాక్టర్ మోలీ జోసెఫ్, ఫ్రాంచీస కిర్పాట్రిక్, సుడిప్టా మిశ్ర, శ్రధరన్ పరకోడే, టిల్ కుమారి శర్మ, మనటిట హచిన్ సన్, ఐజాక్ కోహెన్, డాక్టర్ మనీషా సింగ్, దివ్య సింగ్, మల్య ఎలా, సెటలూరి ప్లస్మా, మీన చౌహాన్, శ్యామ్ ప్రసాద్ పట్నాయక్, రేణుకుంట్ల మురళి, నైమ చంచౌన్, జయశ్రీ రాయ్, ప్రభా శాస్త్రి జ్యోషుల, మిలిదాస్, రోని ఠక్కర్, జయ కళ్యాణ రమన్, జొసెఫైన్ గొమెజ్, లవ్ ఇన్ఫినిటీ, డోమినిక్ విండ్రామ్, హీరా నవాజ్, సిల్వియా అంగ్, లత మినాటి పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన సబ్-రిజిస్ట్రార్ కి సన్మానం కోరుట్ల సబ్-రిజిస్ట్రార్ గా జ్యోతి రెడ్డి



కోరుట్ల ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

కోరుట్ల సబ్-రిజిస్ట్రార్ అరికె రవికుమార్ కరీంనగర్ బదిలీపై వెళ్లగా కోరుట్ల డాక్యూమెంట్ రైటర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేకంగా సన్మానానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఇక్కడ పని చేయడం ఆనందదాయకమన్నారు. అనంతరం కోరుట్ల నూతన సబ్-రిజిస్ట్రార్ గా జ్యోతిరెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించగా కోరుట్ల డాక్యూమెంట్ రైటర్స్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఇంచార్జి సబ్- రిజిస్ట్రార్ కుక్కునూరు లక్ష్మి, సిబ్బంది రాజేష్, తిరుపతి, సంధ్య, డాక్యూమెంట్ రైటర్స్ ముత్యాల విష్ణు, బొమ్మ నర్సయ్య, ఎం.డి. హైమద్, మహేష్, మహేష్, సత్తార్, భూషణ్, తోట ఆంజనేయులు, సందీప్, సోహైల్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బల్మూరి వెంకట్ దరఖాస్తు



జమ్మికుంట ఆగస్ట్ 25 (ప్రజామంటలు)

రానున్న 2023డిసెంబర్ జనరల్ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ శుక్రవారం గాంధీభవన్ లో ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ధరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.... మొన్న జరిగిన హుజురాబాద్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలవకున్న నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న వ్యక్తి గా, ప్రజలతో మమేకమైన నాకు ఈసారి కూడ పార్టీ టికెట్ ఇవ్వాలని కోరుకుంటూ, ధరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com